

2 లో..


# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

పెద్ద అడిశర్లపల్లి, 03 జూలై, ప్రభాతవార్త : సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం నాడు ఆమె నల్గొండ జిల్లా, పీఏ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని, తాసిల్దార్ కార్యాలయాన్ని, కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఏ ఎన్ సి రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్ ,ఓపి, మాత, శిశుమరణాల రిజిస్టర్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను డాక్టర్ యుగంధర్ ని అడిగి


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 04, జులై 2025 16 పేజీలు


# పోలీస్ వృత్తి నైపుణ్యాలపై యాదాద్రి జోనల్ స్థాయి డ్యూటీ మీట్

2 లో..

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 3: తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ఈ నెలలో వరంగల్ లో నిర్వహించనున్న నేపథ్యంలో యాదాద్రి జోనల్ స్థాయిలో కేసుల దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, నేర పరిశోధన ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, కంప్యూటర్ అవేర్నెస్, డాగ్ స్క్వాడ్,

# నిరీక్షణకు.. తెర



**14న కార్డులు పంపిణీ చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి**

2 లో..

**దశాబ్ద కాలంగా తెల్ల కార్డుల కోసం ఎదురుచూపులు**

**సూర్యాపేట జిల్లాలో కార్డుల పంపిణీకి శ్రీకారం**

**ఏర్పాట్లు చేస్తున్న అధికారులు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : దశాబ్ద కాలంగా తెల్ల రేషన్ కార్డుల కోసం అర్హులంతా ఎదురుచూస్తున్నారు. పది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పాలనలో రేషన్ కార్డులు అందక నానా అవస్థలు పడ్డారు. ప్రభుత్వ పథకాలు పొందలేక నష్టపోయారు. అర్హత ఉండి కూడా రేషన్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు దరిచేరక చూస్తూ ఉండి పోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ పథకం పొందాలన్నా తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అయింది. ఈ నేపథ్యంలోనే కార్డుల కోసం కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టి దరఖాస్తులను స్వీకరించింది. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర పౌర సరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం లో జరిగే కార్యక్రమంలో తెల్ల రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించనున్నారు.

# వన మహోత్సవ లక్ష్యాలు పూర్తి చేయాలి

**: కలెక్టర్ నందన్‌లాల్ పవార్**

2వ పేజీలో..



# లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

**సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి**

**జిల్లా సదస్సులో తమ్మినేని వీరభద్రం పిలుపు**

ప్రభాత వార్త, నడిగూడెం,(సూర్యాపేట) కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మతతత్వ బిజెపి నాయకత్వంలో ని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పోరేట్ అనుకూల, మతోన్మాద చర్యలకు పాల్పడుతుందని

2వ పేజీలో..



## నిరీక్షణకు పడనున్న తెర

(మొదటి పేజీ తరువాయి..)

ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లాలో శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. మార్చి 30న ఉగాది పర్వదినం రోజున హుజూర్నగర్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలో మరో సంక్షేమ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 14న సూర్యాపేట జిల్లాకు రానున్నారు. అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. నూతన రేషన్ కార్డులకు జిల్లాస్థాయిలో జరిగే ప్రజావాణిలో కూడా ఎంతోమంది దరఖాస్తులు చేసుకున్నారు. కార్డుల మంజూరు తో పాటు పిల్లల పేర్లను కార్డుల్లో చేర్చేందుకు కూడా దరఖాస్తులు చేసుకున్నారు. ప్రజా పాలనలో, మీసేవ కేంద్రాల్లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను విచారణ చేశారు. అర్హులను గుర్తించారు. రెవెన్యూ సిబ్బంది ఇతర స్థాయిలో పరిశీలన చేసి అర్హుల జాబితాలను సిద్ధం చేశారు. అర్హుల వివరాలను మండల స్థాయిలో తహసిల్దార్ లాగిన్ లో ఆమోదం కాగానే జిల్లా పౌరసరఫరాల అధికారి లాగిన్ కు చేరుతుంది. జిల్లా కలెక్టర్ల ఆమోదంతో కార్డులు మంజూరు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపారు. కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కావడంతో ఇప్పటికీ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లో చేసుకుంటున్నారు. ఆ తర్వాత దరఖాస్తులను తాసిల్దార్ కార్యాలయాల్లో అందజేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో కొత్తగా రేషన్ కార్డులు 23,444 కాగా 15,449 మంజూరు అయ్యాయి. 219 తిరస్కరణకు గురయ్యాయి. 7,778 పరిశీలనలో ఉన్నాయి. 10 సంవత్సరాల నుండి కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో కొత్తగా వివాహము చేసుకున్న వారు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి నుండి రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. అంతకుముందు తల్లిదండ్రుల రేషన్ కార్డుల్లో పేర్లు ఉంటే వాటిని తొలగించుకొని కొత్తగా కార్డుల మంజూరుకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తంలో అర్హులకు రేషన్ కార్డులు అందుతాయి. పేదలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వము తాజాగా రాష్ట్రవ్యాప్తంగా 4,76,852 దరఖాస్తులకు ఆమోదం తెలిపింది. దీంతో రాష్ట్రంలో 11,30,001 మంది పేదలకు ప్రయోజనం కలగనుంది. రాష్ట్రంలో ఎంతో మందికి ప్రయోజనము కలగనున్న నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సొంత జిల్లా అయిన సూర్యాపేట జిల్లాలో ఈనెల 14న తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం రోజున వెయ్యి మంది వరకు రేషన్ కార్డులను పత్రాల రూపంలో అందజేయనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఆ తర్వాత అన్ని నియోజకవర్గాలలో మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా రేషన్ కార్డులను అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలందరికీ లబ్ధి జరిగేలా కార్డులను అందజేయనున్నారు. సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కావడంతో రేషన్ కార్డులకు మరింత డిమాండ్ పెరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరూ తెల్ల రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్నారు. బయట షాపుల్లో అధిక ధరలు చెల్లించి సన్న బియ్యం కొనలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వమే సన్నబియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా అందజేస్తుండడంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగింది. మంజూరైన రేషన్ కార్డు లలో కొత్త సభ్యుల పేర్లు జోడించడంతో లబ్ధి జరగనుంది. ప్రజల నుండి వచ్చిన ప్రకాస్తులను పౌరసరఫరాల శాఖ దశలవారీగా పరిశీలిస్తూ ఆమోదిస్తుంది. కలెక్టర్లు ఆ తర్వాత పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆమోదించిన దరఖాస్తులను డైనమిక్ కీ రిజిస్టర్ లో నమోదు చేశాక అందులోని సభ్యులు రేషన్ పథకంలో లబ్ధి పొందుతారు. ఈనెల 14న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందికి ప్రయోజనం కలగనుంది. దశాబ్ద కాలం తర్వాత తెల్ల రేషన్ కార్డులు అర్హులకు అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది. దీంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

తెలుసుకున్నారు. తగినన్ని మందులు స్టాక్ ఉన్నాయా? అలాగే సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వస్తున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా రాబోయే 3 నెలలు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ,ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య సేవల పట్ల నిరక్ష ్యం వహించవద్దని ఆమె చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ పీఏ పల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా భూ భారతి పై తీసుకున్న చర్యలు, సంబంధిత వ్యక్తులకు జారీచేసిన నోటీసుల వివరాలు, తదితర వివరాలను తహసిల్దార్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కింద వచ్చిన అన్ని దరఖాస్తులకు ముందుగా నోటీసులు జారీ చేయాలని, అన్ని వివరాలను పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, నోటీసును సైతం పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులలు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీబాలిక విద్యాలయాన్ని తనిఖీ చేసి పాఠశాల పరిశుభ్రతను, వంట గదిని, టాయ్‌లెట్లు, విద్యార్థుల చదువు, భోజనం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, తాసిల్దార్ జయశ్రీ తదితరులు ఉన్నారు.

# లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)



తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా సంఘాల జిల్లా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందన్నారు. కార్మిక వర్గం అనేక పోరాటాల ఫలితంగా లేబర్ కోడ్ లు అమలుకు ఆలస్యం అయినా ప్రస్తుతం వాటిని అమలు చేసి కార్మిక వర్గం హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. 2025 !!26 బడ్జెట్ లో కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందన్నారు. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందన్నారు. సామాన్యులపై బారాలు మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడుదారులకు ఐదు వేల కోట్లు రాయితీ ప్రకటించింది అన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలు పట్టించుకోలేదన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కార్మిక వర్గం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేయాలన్నారు. ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఢిల్లీలో రైతులు పోరాటం చేసిన సందర్భంగా రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నేటికీ అమలు చేయలేదన్నారు. కనీస మద్దతు ధర చట్టం చేయాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ వ్యవసాయ కార్మికుల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదన్నారు. వలసల నివారణ కోసం వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న ఏడాదికి 12,000 నేటికీ అమలు కాలేదు అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టపరిచి 16 రకాల నిత్యవసర వస్తువులను పేదలందరికీ అందించాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఈ 11 సంవత్సరాల కాలంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశంపై ఆంక్షలు విధిస్తుంటే ప్రధాని నరేంద్ర మోడీ మోనం వహిస్తున్నారని అన్నారు. ట్రంపు చర్యల మూలంగా భారతదేశ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా ఆంక్షలుకు భారత్ తలొగ్గటం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ జిల్లా సదస్సులో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్షి ్మ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా నాయకులు కో లిశెట్టి యాదగిరిరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టి పెళ్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్షి ్మ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు జె నరసింహారావు, వీరబోయిన రవి, ఎల్గూరి గోవింద్, మడ్డి అంజిబాబు, మద్దెల జ్యోతి, శీలం శ్రీను, షేక్ జహంగీర్, ధనియాకుల శ్రీకాంత్, ఉప్పుల రమేష్ బోయిల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వృత్తి నైపుణ్యాల పైన యాదాద్రి జోనల్ స్థాయి డ్యూటీ మీట్

(మొదటి పేజీ తరువాయి..)



బాంబు డిస్పోజల్ టీం లాంటి అంశాలపై జిల్లా పోలీసు కార్యాలయంలో నల్లగొండ, సూర్యాపేట, జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బంది జోనల్ స్థాయి డ్యూటి మీట్ ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి రోజు విది నిర్వహణలో కేసుల దర్యాప్తు, నేర పరిశోధనలో ఎదురవుతున్న అంశాల పట్ల సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలని అవి ఎంతో దోహదపడతాయని అన్నారు. మనం నిర్వహించే విధుల పట్ల మెలుకువలు పెంపొందించుకోవాలన్నారు. ఈ జోనల్ స్థాయిలో నిర్వహించే కేసుల దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, నేర పరిశోధనలో ఫోటోగ్రఫీ, విడియో గ్రఫి, డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ టీం లాంటి అంశాలలో పట్టు సాధించి జోనల్ స్థాయిలో నుంచి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ఎంపికై యాదాద్రి జోన్ కి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, నరసింహ చారి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీను, సంతోష్, హరిబాబు, సూరప్ప నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత కేంద్రం పనులు పరిశీలించిన అదనపు కలెక్టర్

*హాలియా, ప్రభాతవార్త, జూలై 3:*

హాలియా మున్సిపాలిటీలోని బొడ్రాయి బజార్ సమీపంలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రం భవన నిర్మాణ పనులను గురువారం అనుమల మండల ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ పరిశీలించారు. భవిత కేంద్ర నిర్మాణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిత కేంద్రం వికలాంగులకు ఉపయోగపడే విధంగా చూడాలని, ఈ ప్రాంతంలో భవిత సెంటర్ ఉన్నట్లు అందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. భవిత సెంటర్ ముందు ఉన్న మురికి కాల్వపై సీసీ వర్క్ చేయాలని ఎంఈఓ గుండా కృష్ణమూర్తి అదనపు కలెక్టర్ కోరగా వెంటనే స్పందించి ఆయన మురికి కాలపై సీసీ వరకు చేయాలని కమిషనర్ రామదుర్గా రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. అంతకు ముందు పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో చేపడుతున్న రేకుల షెడ్డు పనులను ఆయన పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు తీరును, సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, కమిషనర్ రామదుర్గారెడ్డి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హైమావతి, ఆర్ ఐ నవీన్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సు

**బంగారు భవిష్యత్తు బాటలో తప్పటడుగులు వద్దు**

**బాలికలే మన దేశపు భవిష్యత్తు**

**ఎప్పుడు కూడ తమని తక్కువ అంచనా వేసుకోకూడదు**

**ఆత్మవిశ్వాసం తో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**



**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జులై 03:** మండల కేంద్రంలో ని లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ..ఏ.కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు "బంగారు భవిష్యత్తు బాటలో....తప్పటడుగులు వద్దు..అనే వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గెస్ట్ స్పీకర్ విద్యాదాన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్, రియల్ పేజ్ కంపెనీ డైరెక్టర్ ఈదర ప్రసన్న విద్యార్థులుని ఆమె ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలే మన దేశపు భవిష్యత్తు అని వారు ఎప్పుడు కూడ తమని తక్కువ అంచనా వేసుకో కూడదని ఆత్మవిశ్వాసం తో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రూప్ యాక్టివిటీస్ నిర్వహించి విద్యార్థులలో ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా ఏ.కె ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది విద్యార్థులకు పోక్సో చట్టం 2012 గురించి అవగాహనా కల్పించారు అదే విధంగా విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ ఎలాంటి ప్రేరణలు లోను కాకుండా లక్ష్య సాధన దిశగా ప్రతి అడుగు వేయాలని దృఢ సంకల్పం తో అద్భుతాలు సాధించి కన్న తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పుట్టిన ఊరు కి మంచి పేరు తేవాలని వారి లక్ష్య సాధనలో ఏ.కె ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులకి విజేతల జీవిత విశేషాలు తెలియజేసి వారి లో నూతన ఉత్తేజాని నింపారు, విద్యార్థులకు బహుతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఎస్ ఓ కవిత, ఉపాధ్యాయులు హిమ బిందు, కృష్ణవేణి, పుష్పలత, విమల, బ్యూలా, శిరీష, విజయ్, ఏ కె ఫౌండేషన్ సభ్యులు మన్నెం కోటి, శేఖర్ గౌడ్, మోకారాల అనిల్, బొమ్మిశెట్టి రామలింగయ్య, గంగుల మహేష్, కరాకుట్ల వరుణ్, బత్తుల సుమంత్, రవి తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలి

**అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**



**నిడమనూరుసాగర్ ప్రభాతవార్త జులై 03**మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్లో హాస్టలను గురువారం మధ్యాహ్నం భోజనం అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ పరిశీలించడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం పెడుతున్నా రా, మంచిగా పెడుతున్నారా అని విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ మెనూ ప్రకారం పెడుతున్నారని, మంచిగా పెడతారని చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల తాసిల్దార్ జె. కృష్ణయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల, డిటి మల్లికార్జున్, ఆర్ ఐ. సందీప్, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజయపురి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ముత్తయ్యని సన్మానించిన నందికొండ కాంగ్రెస్ నాయకులు



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 3** నాగార్జునసాగర్ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న ముత్తయ్య ని నేడు విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువ తో సత్కరించిన నందికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, ఈ కార్యక్రమంలో యువజన మాజీ అధ్యక్షులు నాగరాజు, రంగారెడ్డి, శంకర్ , జనార్ధన్, హబీబ్ ,ముజీబ్, జావేద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ షేక్ ఖాసిం, మద్దాల భాను తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలు ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*పెద్దవూర జూలై 3 ప్రభాతవార్త*




మండల పరి ధిలోని ప్రజలు ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ తరి రాము అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధార్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతాలకు వెళ్లి సమయం వృధా కాకుండా, ఆర్థికంగా నష్టపోకుండా పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ఆధార్ యజమానిఎంద్రు రామాంజ నే యులు నుఎంఈవో అభినందించారు . ప్రజలు ఆధార్ కు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే ఈ కేంద్రానికి వచ్చి సమస్యలు పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్ తదితరులు ఉన్నారు

## నందికొండ మున్సిపాలిటీ అద్దె బకాయిలు గురించి ఎవరు చింతించకండి

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 3** నివాస గృహస్తులు, ప్రైవేటు గా ఇల్లు కట్టుకున్న వారు ఎవరు బి !! ఆర్ ఆఫీస్ వాళ్ల ఇచ్చిన నోటీసుల విషయంలోఆందోళన చెందవద్దు, ఈ నోటీసుల విషయమై ఇప్పుడే మన నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడటం జరిగింది, ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే బి !!ఆర్ అధికారులతో మాట్లాడతానని తెలియజేశారు కావున ఈ అద్దె బకాయిల విషయంలో కాలనీవాసులు ఎవరూ కూడా కంగారు పడవద్దు. ఉంగరాల శ్రీనివాస్ఓబిసి నియోజకవర్గం అధ్యక్షులుకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

## నేరాలు-దారుణాలు

## ఫర్టిలైజర్స్ దుకాణం ఆకస్మిక తనిఖీ


**జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్**



**తిప్పర్తి జులై 3ప్రభాత వార్త** తిప్పర్తి మండల మండలంలోని అని శెట్టి దుప్పలపల్లిలో ఎన్ డి సి ఎం ఎస్ ఫర్టిలైజర్స్ షాపుని గురువారం జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించారు స్టాక్ వచ్చినప్పుడు నమోదు చేయాలని ప్రతిరోజూ సేల్స్ వివరాలు నమోదు చేయాలని ప్రతి షాప్ ముందు ధరల పట్టిక స్టార్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని రైతులకు ఇచ్చే బిల్లులో విత్తన తయారీ డేటా సీడ్ బ్రాంచ్ కోడ్ స్పష్టంగా రాయాలని రైతుల తేదీ స్పష్టంగా రాయాలని సూచించారు నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు అలాగే సీడును నిలువ చేసి రేటు పెంచాలని చూస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని అన్నారు ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి సన్నీ రాజ్ ఏ ఈ ఓ. రజిత తదితరులు ఉన్నారు

## చలో ఈదుముడిని జయప్రదం చేయాలి

*హాలియా, ప్రభాతవార్త, జూలై 3:*



ఈనెల 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 31వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా మాదిగల పుణ్యక్షేత్రమైన ఈదుముడి గ్రామంలో జరిగే మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం హాలియాలో మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో 21 మందితో మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం జాతి ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణతో పాటు సమాజంలో ఉన్నటువంటి అనేక వర్గాల సమస్యల మీద పోరాటం చేసి సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ కు దక్కుతుందన్నారు. 7న జరిగే బహిరంగ సభకు రాష్ట్రంలో నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదిమల్ల శ్రీనివాస్, ముదిగొండ శీను, దుబ్బ వెంకటయ్య, అనుముల మే, చనగల వెంకన్న, బుడిగపాక విష్ణు, బుడిగపాక కార్తీక్, సందీప్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా ఊట్కూరు ఏడుకొండలు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన నల్లగాటి ప్రసన్న రాజ్**

**కట్టంగూర్, జూలై 3, ప్రభాతవార్త,**తెలంగాణ ఉద్యమకారుడు, కట్టంగూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండల్ జన్మదిన వేడుకలు కట్టంగూరులో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న రాజు మాట్లాడుతూ 2001 నుంచి తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన తెలంగాణ ఉద్యమకారుడు ఊట్కూరు ఏడుకొండలు అని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రసన్నరాజ్ ఏడుకొండలుతో కేక్ కట్ చేయించారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల రమేష్, గుండాల మల్లేష్ గౌడ్, ఆగమయ్య, వెంకన్న, పాదూరి శశిపాల్ రెడ్డి, ఊట్కూరి సుధాకర్, చంటి రేఖల రాజు, చెరుకు వెంకటాద్రి, చెవుగోని శంకర్, . ఒంటెపాక సుందర్, చింతమల్ల శ్రీనివాస్, మాతంగి యాదయ్య, తండు సోమయ్య, శంకరయ్య మేడి నాగార్జున్, శివ, కొప్పు రాములు గౌడ్, చిట్యాల నాగేష్, మేడి మహేష్, ఈదయ్య, సైదులు, . మహేష్. అన్నేపర్తి శ్రీరాములు, కత్తుల నరసింహా, గద్దపాటి యాదగిరి, పిన్నపురెడ్డి జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపాలలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్ష శిబిరం

*మునగాల జులై 3 ప్రభాతవార్త*



రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణం లో నిక్షయ్ శివిర్ క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు నిర్వహించినట్లు జిల్లా టిబి కోఆర్డినేటర్ బడుగు .ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారానికి మించి దగ్గు ,దగ్గినప్పుడు కళ్ళే పడటం, చాతిలో నొప్పి, బరువు తగ్గడం రాత్రిపూట జ్వరం రావడం,ఆకలి ముందగించడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేసి. స్థానిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేపించుకోవాలనీ తెలియజేశారు.క్షయ వ్యాధి సోకిన వారు 6నెలల మందులు వాడ్నట ద్వారా పూర్తిగా నయమ వుతుందన్నారు. దీనినీ నిరక్ష ్యంల్లి చేయడం ద్వారా ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని మరణించే అవకాశం ఉందన్నారు.ముందు జాగ్రత్తగా ప్రజలకు వ్యాధి పట్ల అవగాహన కల్పించి పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ వ్యాధి శరీరంలో అన్ని అవయవాలకు వ్యాపిస్తుంది..ముఖ్యంగా వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, బిపి షుగర్, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు ,వృద్ధుల కు ఈ వ్యాధి త్వరగా సోకుతుంది కాబట్టి పౌష్టికాహార లోపం లేకుండా చూసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం 12 మంది వ్యాధిగ్రస్తులకు చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు.వైద్య శిబిరంలో జిల్లా కేంద్రం నుండి తీసుకొని వచ్చిన డిజిటల్ ఎక్స్ రే ద్వారా 100మందికి పరీక్షలు చేశామన్నారు.38మంది నుండి కళ్ళే సేకరించి పరీక్షల కోసం జిల్లా కేంద్రం లాబరేటరికి పంపించామన్నారు. క్షయ వ్యాధి సోకిన వారికి ప్రభుత్వం నుండి ఉచితంగా 6 నెలలు న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్లు అందిస్తుందన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈనెల 8వ తారీకు మాధవరం లో ,10వ తారీకు నర్సింహులగూడెంలో వైద్య శిబిరాల ను నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వినయ్ కుమార్ ,హెల్త్ సూపర్వైజర్ జయమ్మ ,టీబి సూపర్వైజర్ సుభాషిని, టీబీ నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ, డి ఈ ఓ మాధవ్ ల్యాబ్ టెక్నీషియన్ ఫణిందర్, ఏఎన్ఎంలు బి పద్మ ,కె పద్మ, ఆశ వర్కర్లు రమణ,జ్యోతి, లక్షి ్మ, నాగమ్మ విజయలక్షి ్మ, పాల్గొన్నారు.



## గురు పౌర్ణమి వేడుకల కరపత్రం ఆవిష్కరణ

*కోదాడ, జులై 3, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం సాయిబాబా దేవాలయంలో ఈనెల 10వ తేదీన నిర్వహించే గురుపౌర్ణమి వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమి వేడుకలు 9, 10 వ తేదీలలో రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం ఐదు గంటలకు కాగడ హారతి, 5:30 నుండి 6:30 వరకు స్వామివారికి ఆవుపాలు, చందన అభిషేకం కార్యక్రమం. ఏడు గంటలకి అలంకార దర్శనం, 11 గంటలకు గురుపూజ కార్యక్రమం, 12 గంటలకు మధ్యాహ్నం హారతి, 12 గంటల 30 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు సంధ్యా హారతి , ఏడు గంటలకి పల్లకి సేవ, ఎనిమిది గంటలకి శేష హారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. దాతలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నర్రా వెంకటేశ్వరరావు, రామచంద్రరావు, ఏదులాపురం శ్రీనివాసరావు, శరబయ్య, కోళ్లూరి రామారావు, శేషు, సుబ్బారావు,ప్రగడ వెంకటేశ్వరరావు, బట్టు కోటేశ్వరరావు, పూర్ణ, నారాయణరావు, ఈదర వెంకటేశ్వరరావు, శ్రీను, బాలయ్య, అర్చకులు సాయి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పొలాలలో మట్టి నమూనాల సేకరణ

*మునగాల జులై 3 ప్రభాతవార్త*

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే ప్రకృతి వ్యవసాయం పథకంలో భాగంగా ముకుందాపురం,బరాకత్ గూడెం గ్రామాలలోని ఆసక్తి గల 125 మంది రైతుల పొలాల నుంచి మట్టిన నమూనాలు సేకరించినట్లు ఏవో బి .రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ రైతులకు ప్రకృతి వ్యవసాయం సాగు పద్ధతులు, మెళుకువలు గురించి కేవీకే గడ్డిపల్లిలో రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు సంవత్సరాల తర్వాత ఈ రైతులకు ప్రకృతి వ్యవసాయ సర్టిఫికెట్ కూడా ప్రభుత్వం అందించనున్నట్లు

## వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం

*నడిగూడెం, జూలై 3, ప్రభాతవార్త:*



మండలంలోని నర్సరీలలో వనమహోత్సవానికి మొక్కలను సిద్ధం చేశారు. గ్రామ జనాభాను బట్టి ఒక్కొక్క గ్రామంలో నర్సరీలో 8 వేల నుండి 20వేల వరకు మొక్కలను పెంచారు. 20 రకాల మొక్కలను పెంచి నాటేందుకు సిద్ధంగా ఉంచారు. మండలంలో 15 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మండల వ్యాప్తంగా 1,30,000 మొక్కలు నాటే లక్ష ్యంగా నిర్ణయించారు. వర్షాలు కురుస్తుండడంతో ఇక వనమోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటేందుకు సిద్ధమవుతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో ఏర్పాటుచేసిన నర్సరీలలో మొక్కలను పెంచి సిద్ధంగా ఉంచారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో విద్యాసంస్థల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల ఆవరణలో రహదారులకు ఇరువైపులా, చెరువు కట్టలపై, కాల్వ కట్టలపై మొక్కలను నాటనున్నారు. ఈ మేరకు గుంటలను తీస్తున్నారు. మండలంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటేందుకు అధికారులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక సిబ్బంది ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు.

## కొనసాగుతున్న రహదారి విస్తరణ పనులు

*నడిగూడెం, జూలై 3, ప్రభాతవార్త:*



అనంతగిరి మండలం, శాంతినగర్ నుండి నడిగూడెం మండల కేంద్రం వరకు డబల్ రోడ్డు నిర్మాణ పనులు గత నెల రోజులుగా ముమ్మరంగా సాగుతున్నాయి. అవసరమైన చోటా కల్వర్టులు నిర్మిస్తూ, రోడ్డు కిరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగిస్తూ, రోడ్డు కిరువైపులా మార్కింగ్ చేస్తూ నిర్మాణ పనులు సాగుతున్నాయి. పొలాలలో మట్టి తవ్వకుండా ,ఇతర ప్రాంతాల నుంచి మట్టి తెచ్చి పోయాల్సిన కాంట్రాక్టర్ ,రైతుల పొలాలలో ఆరేడు అడుగులు గోతులు పెట్టి మట్టి తవ్వుతున్నా, సంబంధిత అధికారులు పేక్షక పాత్ర వహిస్తున్నారని, నడిగూడెం రైతు బీరవెల్లి సీతారాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతుల పొలాలలో నాట్ల సీజన్లో గోతులు పెట్టడం వల్ల , పూడ్చి వేసేందుకు కష్టమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతులకు నష్ట పరిహారాన్ని అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

*మునగాల జులై 3 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూ ల క ొ ం టి విజయలక్షి ్మ ప్రభుత్వని డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత పజాతంత్ర మహిళా సమైక్య ఐద్వా ఆధ్వర్యంలో మునగాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో అనేక సమస్యలు మా సర్వే దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ లేరని లేడీ మెడికల్ ఆఫీసర్ లేరని దోపి వాటర్ మెన్, ఎంఎన్ ఒ ఆఫీస్ సబర్డి నేట్ ఏఎన్ఎం ఇన్ఫ్రా స్ట్రక్చర్, అత్యవసర 104 అంబులెన్స్ ను వెంటనే వారిని భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు బచ్చలకూర .మంగమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు షేక్. ఖాజాబీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.






## బ్యాగ్స్, నోటు పుస్తకాలు పంపిణీ



*నడిగూడెం, జూలై 3, ప్రభాత వార్త:*

మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఆశాజ్యోతి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బ్యాగ్స్, నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఎన్నారై వెలిగేటి కరుణాకర్, పాలడుగు వంశీ, సంస్థ కోఆర్డినేటర్ నందకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 50 స్కూల్ బ్యాగ్స్, 500 నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు కూడా తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు, ప్రధానోపాధ్యాయుడు రామదాసు, సుధాకర్, రాంబాబు, వీరబ్ర హ్మం, శ్రీనివాసరావు, రమేష్, జానీ బేగం తదితరులు పాల్గొన్నారు

## కార్యవర్గం ఎన్నిక



*నడిగూడెం, జూలై 3, ప్రభాతవార్త:*

మండలంలోని వల్లాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ నడిగూడెం మండల ఇంచార్జ్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రతి గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గద్దెల నిర్మాణం జరగాలని జులై ఏడో తారీఖు గ్రామాలలో పండగ వాతావరణం పెద్ద ఎత్తున కనిపించాలని అన్నారు.ఎమ్మార్పీఎస్ కి గత 30 సంవత్సరాలుగా ఆర్థికంగా సహకరించిన ప్రతి నాయకు లకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరిని కలుపుకొని జులై ఏడో తారీఖు గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పందిటి నవీన్ కుమార్ మాదిగ ఎమ్మెస్ఫ్ జిల్లా కన్వీనర్ నడిగూడ మండల కో ఇన్చార్జ్ నడిగూడెం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొలుగూరి సైదులు మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోసే మాదిగ హెచ్ పి హెచ్ మండల అధ్యక్షులు గురయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నూతన అధ్యక్షులు గ్రామ కార్యవర్గాలను ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షునిగా కిన్నెర రఘుపతి, ఎంఎస్పి గ్రామ శాఖ అధ్యక్షునిగా నూక పొంగు నాగేందర్ ఎన్నికయ్యారు.

## సమ్మె విజయవంతానికి ప్రచారం

*నడిగూడెం, జూలై 3, ప్రభాతవార్త:*

జూలై 9న జరప తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం సిఐటియు నాయకులు మండలంలో ప్రచారం చేపట్టారు. కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. కార్మికుల కనీస వేతన సమగ్ర చట్టం అమలు చేయాలన్నారు. కార్మికులంతా పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# కష్టంతో కాకుండా ఆడుతూ పాడుతూ చదువుకోవాలి

వలిగొండ జూలై 3 ప్రభాతవార్త:

విద్యార్థినీ విద్యార్థులు కష్టంతో కాకుండా ఆడుతూ పాడుతూ చదువుకొని, తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, 1976 1977 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు నాగారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ శాఖ గొల్ల అనిల్, విప్రో ఉద్యోగి గూడూరు రాణి లు అందిస్తున్న ప్రతిభ పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో ప్రతిభ కనబరిచిన 8 మంది విద్యార్థులకు ప్రథమ బహుమతి 10000, ద్వితీయ బహుమతి 5000 తృతీయ బహుమతి 3000 రూపాయల చొప్పున అందించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని అన్నారు. అందుకు నిదర్శనం ఈ పాఠశాలలో చదివి ఎంఈఓ గా రిటైర్డ్ ఇంజనీర్లుగా



ఉద్యోగా మీ ముందు ఉండి నేను చదివిన పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు సహాయంగా విద్యార్థులకు ప్రోత్సాహన్ని అందిస్తున్నారు. మీరు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కష్టపడి చదివి ఫలితాలు సాధించాలని, దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుంకోజు భాస్కర్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ బత్తిని లింగయ్య, సుంకోజు చంద్రమోళి ఉపాధ్యాయులు అనిత, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం పనితీరు భేష్

## మండల సమైక్య కార్యాలయం సందర్శించిన త్రిపుర అధికారుల బృందం

బీబీనగర్, జూలై 3 ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల సమస్య కార్యాలయాన్ని గురువారం త్రిపుర రాష్ట్రంలోని బ్యాంకర్స్ బృందం ఎన్ ఐ ఆర్ డి ద్వారా సందర్శించారు. ఈ సందర్భంగా స్వయం సహకార సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమైక్య నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. చిన్న సంఘం, గ్రామ సంఘం, మండల సమైక్య సమావేశంలో వారు సంఘ సభ్యుల ద్వారా జరుగుతున్న అన్ని విషయాలను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. సంఘాలు నిర్వహిస్తున్న లైవ్లి హుడ్ యాక్టివిటీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఆర్డీ కోఆర్డినేటర్ అభిషేక్, అడిషనల్



డి ఆర్ డి ఓ కోట జంగారెడ్డి, డీపీఎంలు ప్రభాకర్, వెంకటేశం, బాల్ రాజు, రవీందర్, ఏపిఎం లు శ్రీనివాస్, మల్లేశం, సీసీలు మల్లేశం, శ్రీలత, నర్మదా, ఎంఎస్ఎ స్వప్న, మండల సమైక్య అధ్యక్షురాలు ప్రజావాణి ఈసీ సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మాయమైన రోడ్లలో వరి నాట్లతో సిపిఎం నిరసన

రామన్నపేట, జూలై 3 ప్రభాతవార్త




మండలంలోని దుబ్బాక గ్రామంలో గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న రామన్నపేట అమ్మనబోలు ప్రధాన రోడ్డును నూతనంగా నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు మేడి గణేష్, శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్ డిమాండ్ చేశారు. దుబ్బాక సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో చెరువును తలపిస్తున్న రోడ్డుపై గురువారం వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేట అమ్మనబోలు రోడ్డు వర్షాలకు గుంతల మయంగా మారి ప్రమాదాలు కు కారణమవుతుందని అనేకసార్లు అధికారులకు ,ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది అని,వర్షం వస్తే రోడ్డు మొత్తం చెరువు మయంగా మారి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు.వెంటనే అధికారులు నూతన రోడ్డు వేసి దుబ్బాకలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను వెంటనే యుద్ధ ప్రాతిపదికన తక్షణ మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలను సమీకరించి రామన్నపేట ఆర్!!బి కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గట్టు నరసింహ, పైళ్ల పాపయ్య,డివైఎఫ్ఐ నాయకులు గుండాల నరేష్, గుండాల అనిల్, పుట్టల ఉదయ్ కుమార్,గాదె రాజకుమార్,గట్టు సుందర్, పైళ్ల లింగస్వామి,గుండాల అక్షిత,గట్టు రమణ,గుండాల సాయి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సజ్జు నియామకం

వలిగొండ జూలై 3 ప్రభాతవార్త

:బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన పంజా సజావర్ అలీ సజ్జు భాయ్ ని నియమిస్తూ బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఎల్లయ్య గురువారం నాగారం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు న్యాయం జరిగేంత వరకు వివిధ పద్ధతులలో ఉద్యమాలు చేయడమే తమ విధానం అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడం లేదని 76 ఏళ్ల తర్వాత కూడా చట్టసభలలో వాటా కోసం పోరాడాల్సిన పరిస్థితి ఉందన్నారు . విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ సజావుగా జరగాలని అన్నారు. చట్టసభల్లో 50 శాతం వాటా కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని, గ్రామ, మండల జిల్లా కమిటీలు వేసి బీసీ సంఘాలను మరింత పటిష్టం చేస్తామన్నారు. తెలంగాణ ఉద్యమం తరహాలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని ఎల్లయ్య పిలుపునిచ్చారు. నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పంజా సజ్జు భాయ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు, జాతీయ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఎల్లయ్యకు కృతజ్ఞతలు తెలిపారు .తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. బీసీ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, బీసీ కులాల ఐక్యత కోసం బీసీల హక్కుల సాధన కోసం వారి సంక్షేమానికి అభ్యున్నతికి నా వంతుగా కృషి చేస్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు బెలిదే నాగేశ్వర్ , పోలు నాగయ్య, పలుసం రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

బీబీనగర్, జూలై 3 ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నాయని జైనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దూడల మధు గౌడ్ అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గ్రామానికి హెచ్ఎండిఏ ద్వారా నిధులతో మంజూరు చేసిన సిసి రోడ్ల పనులను గురువారం ఎస్సీ కాలనీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. ఇప్పటికే పేదల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి నాయకులు మొరిగాడి బాల నరసింహా గౌడ్, తంతరపల్లి బాలకృష్ణ గౌడ్, బెజ్జంకి అమరేందర్ రెడ్డి, మైలారం మహేష్, కృష్ణ, సల్ల నవీన్, పొట్ట వెంకటేశం, పొట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

అడ్డగూడూరు, జూలై 03 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న నూతన రేషన్ కార్డుల పంపిణీకి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే మందుల స్వామేలు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం పట్టణ కేంద్రంలో ఎమ్మార్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. నిమ్మనగోటి జోజి, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చిత్తలూరి సోమన్న, నాయకులు ఇటికాల చిరంజీవి, గుండిగ జోసెఫ్, పాశం సత్యనారాయణ, వల్లంబట్ల రవీందర్, బాలెంల సైదులు అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

అడ్డగూడూరు, జూలై 3 ప్రభాతవార్త:

అడ్డగూడూరు మండల బీఆర్ఎస్ యువజన విభాగ అధ్యక్షులు లింగాల అశోక్ తండ్రి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో.. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గురువారము ఆజింపేట గ్రామంలో అశోక్ గౌడ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. మొదటగా మానాయికుంట గ్రామంలో కులస్తుల ఆహ్వానం మేరకు గంగ దేవమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు చిప్పలపల్లి మహేంద్రనాథ్, తీపిరెడ్డి మేఘారెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, మాజీ ఎంపీటీసీలు వెంకటయ్య, ఎలంధర్, నాయకులు పాశం విష్ణువర్ధన్ రావు, పూలపల్లి జనార్ధన్ రెడ్డి, కడారి సైదులు, చిత్తలూరి నరేష్ గౌడ్, మందుల కిరణ్ ,బాలెంల అరవింద, పెంపాల నర్సిరెడ్డి, గజ్జలి రవి, కొమ్మనబోయిన మహేష్, కడారి లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు,కక్ష సాధింపు చర్యలకు బయపడేదిలేదు..

## -బోనస్ పథకం ఒక బోగస్- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

**మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి**

*చండూరు,3జులై,(ప్రభాతవార్త):*

కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేలు జిల్లా బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి గంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆరోపించారు.చండూరులో ఇటీవల మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్నకు సంబంధించిన భవనాన్ని కూల్చివేసిన సందర్భంగా గురువారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ఉద్యమంలోనే అనేక కేసులను ఎదుర్కొన్న మేము కాంగ్రెస్ అక్రమ కేసులకు భయపడమన్నారు.ప్రజల్లో పలుచన అవుతున్నామని గమనించి అక్రమ కేసులతో బిఆర్ఎస్ నాయకులను భయపెట్టించి



స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ నాయకులు కలలు కంటున్నారని అన్నారు. జిల్లాలో అన్నదమ్ములు కోతలు తప్ప చేసిన పనులేవీ లేవని అన్నారు.జిల్లా కు చెందిన కోర్ల మంత్రి తమ ప్రభుత్వ హయాంలో మంజూరైన రోడ్లను వేస్తూ ప్రచారం చేసుకుంటున్నారని, కొత్తగా ఆయన తెచ్చిన రోడ్లు ఏమీలేవన్నారు. గతంలో కెసిఆర్ ఆలోచనలతో వ్యవసాయం పండుగలా ఉంటే ఇప్పుడు నకిలీ విత్తనాలు, ఎరువుల కొరతతో వ్యవసాయం దండగగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.సన్నవడ్లు పండించిన రైతులకు ఇప్పటివరకు బోనస్ పడలేదని,అది బోగస్‌గా మిగిలిందని విమర్శించారు. రాష్ట్రంలో మంత్రులు కమీషన్‌ల కోసం పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు.నకిలీ విత్తనాలు,వడ్లు కొనేవారివద్ద కమీషన్‌లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.పోలీస్‌శాఖ అక్రమ కేసులతో ప్రజలను పీడించి వసూలు చేస్తున్నారని అన్నారు.నీటిపారుదల శాఖ మంత్రికి ప్రాజెక్టులపై అవగాహన లేదని వారి అవగాహనా రాహిత్యంతో గోదావరి నీళ్లు ఆంధ్రాకు తరలిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.కెసిఆర్‌ను తిట్టడానికి మంత్రులు,ముఖ్యమంత్రి పోటీ పడుతున్నారని, దానికి బదులు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.ప్రభుత్వం రైతులకు ఇంకా 17వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నట్లు ,రుణమాఫీ కేవలం 30 శాతం మాత్రమే జరిగిందన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధగా ఉద్యోగుల బదిలీలకు డబ్బు వసూలు చేయడం దుర్మార్గమన్నారు.అన్ని వర్గాల ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైందని ,కాంగ్రెస్ దుర్మార్గాలకు స్వస్తిపలకాలని అన్నారు.ఎన్నికలే గీటురాయికాబట్టి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి,కంచర్ల భూపాల్‌రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి,రెగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి,మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం,మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న,బిఆర్ఎస్ అశ్యక్షులు కొత్తపాటి సతీష్,తదితరులు పాల్గొన్నారు.



### మున్సిపాలిటీ కార్మికులకు వైద్య పరీక్షలు



*చండూరు,3జులై,(ప్రభాతవార్త):*

ప్రభుత్వం నిర్వహిస్తున్న రైసింగ్ తెలంగాణ వందరోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ కార్మికులకు గురువారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మండల వైద్యాధికారి డా.మాస రాజు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు.నిత్యం పారిశుధ్య కార్యక్రమాలలో పాల్గొనే కార్మికులకు వ్యాధులు సోకే అవకాశం అధికంగా ఉండటంతో వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.కార్మికులకు బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### వశిష్టకు బెస్ట్ అవైలబుల్ స్కీం ప్రొసీడింగ్ కాపీ అందజేత

*చండూరు,3జులై,(ప్రభాతవార్త):*



బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన వశిష్టకు ప్రొసీడింగ్ కాపీని నల్లగొండలోని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ చేతులమీదుగా గురువారం అందజేశారు.ఇలాంటి స్కీములలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఆసరాగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీడిపార్ట్‌మెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్,జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంధం...., అపరిశుభ్రత. మెనూ ప్రకారం లేని కూరలు

## ఇవి రాజపేట గురుకులంలో జెసి వీరారెడ్డి కంటబడిన సమస్యలు

*రాజాపేట, జులై 3 (ప్రభాతవార్త)*

రాజపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను గురువారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ వింగ్ జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. సుమారు గంటపైగా గురుకులం ఆవరణలో ఆయన గడిపారు. ఉపాధ్యాయుల హాజరు పట్ల ఆయన వివరాల అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో భోజనం చేస్తున్న డైనింగ్ హాల్ లోని పిల్లలతో మాట్లాడారు. పరిసర ప్రాంతంలో దుర్గంధం, అపరిశుభ్రత జెసి కంటపడడంతో అసహనం వ్యక్తం చేశారు. వంటలను పరిశీలించారు మెనూ ప్రకారం వంటలు లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. వంటలు బాగా ఉన్నాయా లేదా అనే విషయంపై పిల్లలతో మాట్లాడారు. సరుకుల స్టోర్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థులు వడ్డెన చేయడం పట్ల ఆయన విషయం అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆఫీసులో రిజిస్టర్ లను పరిశీలించారు. అవసరమైన తరగతి గదులు, హాస్టల్ గదులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. మొత్తం 540 మంది విద్యార్థులకు 411 మంది విద్యార్థులు హాజరైనట్లు 290 డబుల్ కాట్ మంచాలు ఉన్నాయని మరో 30 వరకు అవసరం ఉన్నట్లు అదేవిధంగా 60 బాత్రూంలు 50 మరుగుదొడ్లు ఉండగా మరో 20 బాత్ రూమ్ లు







30 మరుగుదొడ్లు అవసరమని ఉపాధ్యాయులు తెలిపారు. ఇతర వసతులను, ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కొద్దిసేపు మాట్లాడి చక్కగా చదువుకోవాలని తల్లిదండ్రుల లక్ష్యాలు, ప్రభుత్వ గురుకులాల లక్ష్యాలను నెరవేర్చాలని జెసి కోరారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివినట్లు పిల్లలకు చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థుల సంఖ్య ఎస్ఎస్సి, ఇంటర్ లోని పరీక్షా ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. జెసి వెంట తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత, నాయబ్ తాసిల్దార్ షేరి వెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మారై ఎస్పి రమేష్, తదితరులు పాల్గొన్నారు..... జులై 31వ, తేదీలోగా భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలి : ఈనెల 31వ తేదీలోగా జిల్లాలోని అన్ని మండలాలలో భూభారతి దరఖాస్తుల ను పరిష్కరించాలనే కలెక్టర్ ఆదేశాలతో పనులు కొనసాగిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం రాజపేట తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. సిబ్బందితో ప్రత్యేక సమావేశమై భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 14,915 భూభారతి దరఖాస్తులు 318 గ్రామాల నుండి వచ్చాయని, 1761 దరఖాస్తులు పూర్తి విచారణ జరగగా 135 దరఖాస్తులు ఆన్లైన్ లో అప్డేట్ అయ్యాయని వివరించారు. రాజపేట మండలంలో 1087 దరఖాస్తులు రాగా సాదా బైనమా ద్వారా 406 దరఖాస్తులు ఉన్నాయని, 677 దరఖాస్తులకు నోటీసులు జారీ చేసినట్లు వివరించారు మూడు భాగాలుగా దరఖాస్తులను విభజించి ప్రతి ఒక్కరికి నోటీసులు జారీ చేయనున్నట్లు వివరించారు. నోటీసుల జారీలో పూర్తి వివరాలు స్పష్టంగా తెలియజేసినట్లు జెసి చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత, నాయబ్ తహసిల్దార్ షేరి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్మారై ఎస్పి రమేష్, ఆర్ ఐ నర్సింలు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### మంత్రి సీతక్కను కలిసిన రాష్ట్ర సర్పంచుల ఫోరం



*రాజాపేట, జులై 3 (ప్రభాతవార్త)*

తెలంగాణ సర్పంచ్ ల సంఘం జేఏసీ నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ను గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. జాల గ్రామ తాజా మాజీ సర్పంచి, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి వివరాలు చెప్పారు. గ్రామపంచాయతీలో రావలసిన పెండింగ్ బిల్లు మంజూరి చేయాలని ఈ సందర్భంగా కోరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. జెఏసి అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి,రాంపాక నాగయ్య,ఎల్లారెడ్డి అరవింద్ రెడ్డి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# పంచాయతీ కార్మికులకు అన్నదానం

*కొండమల్లేపల్లి,3జులై,(ప్రభాతవార్త):*

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పుట్టినరోజు సందర్భంగా మాజీ జెడ్పీటిసి సలహాదారులు వసునూరి యుగేందర్‌రెడ్డి గ్రామపంచాయతీ సఫాయి కార్మికులకు గురువారం తన స్వగృహంలో భోజన కార్యక్రమం నిర్వహించారు.తమ అభిమాననేత పుట్టినరోజు వేడుకల సందర్భంగా బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం యుగేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా సుమారు 200మందికి భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. బాలునాయక్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ మాడుగుల యాదగిరి,గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ యజ్ఞనారాయణ,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,మాజీ ఉపసర్పంచ్ గంధం



సురేష్,సురేందర్‌రెడ్డి,కాంగ్రెస్ యువనాయకుడు విప్పలపల్లి జితేందర్‌యాదవ్,,మైనంపాటి అశ్విన్ రెడ్డి, వంగాలనాయక్, పాండు నాయక్,మంగ్యానాయక్,పూరె నరేష్,తోటపల్లి కృష్ణ,గ్రామపంచాయతీ సిబ్బంది ,కార్మికులు, కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

### చికెన్ సెంటర్‌లలో కలర్స్ వాడొద్దు

*చండూరు,3జులై,(ప్రభాతవార్త):*

రాష్ట్ర వ్యాప్తంగా ఏ పట్టణంలో చూసినా,ఏ పల్లెలో చూసినా చాలా మేరకు చికెన్ సెంటర్‌లలో కోడిని కోసి శుభ్రం చేసే క్రమంలో పసుపును వాడకుండా పసుపులాంటి పచ్చకలర్ వాడటం జరుగుతోందని,ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కెమికల్‌తో కూడిన కలర్ వాడవద్దని,ప్రతి చికెన్ సెంటర్‌లో పసుపును వాడాలని సమాచార హక్కు చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకటరెడ్డి అన్నారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ విదంగా స్పందించారు.

# మండలంలోని సమస్యలపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలి

: ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల, జులై 3, ప్రభాతవార్త** మండలంలోని సమస్యలపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్ ను ఉద్దేశించి మాట్లాడారు. వర్షాకాలంలో గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. త్రాగునీటి సమస్య, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఆదేశించారు. మండలంలోని వివిధ గ్రామాలలో 394 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మిషన్ భగీరథ కోసం రోడ్లను ధ్వంసం చేశారు కానీ నల్లాల ద్వారా నీళ్లు రావడంలేదని అన్నారు గ్రామాలలో పరిశుభ్రతను పాటించి, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. గంజాయి లేని మండలం గా తీర్చిదిద్దాలని, యువత గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని పిలుపునిచ్చారు. రైతులకు ఎరువుల విషయంలో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం నుండి ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్ధిదారులకు అందేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఒకరు పని చేయాలని తెలిపారు. డిసిసిబి వైస్ చైర్మన్ ఎస్ రెడ్డి దయాకర్ రెడ్డి, ఎలిమినేటి సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, తాసిల్దార్ కృష్ణా నాయక్, సి ఐ నాగరాజు, ఎస్ఐ రవికుమార్ లతో పాటు మండల అధికారులు, వివిధ గ్రామాల రైతులు, నాయకులు పాల్గొన్నారు.




# ఉచిత నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేసిన నాన్న సేవా సమితి అధ్యక్షులు

యాతాకుల శేఖర్



**నకిరేకల్. ప్రభాతవార్త. జూలై.03** నాన్న సేవా సమితి ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గంలో నీ ప్రధాన కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నానా సేవా సమితి జిల్లా అధ్యక్షులు యాతాకుల శేఖర్ ఆధ్వర్యంలో జరగగ, నానా సేవా సమితి వ్యవస్థాపకులు వనగండ్ల సైదులు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే పెద్ద లక్ష్యాలను ఎంపిక చేసుకుని వాటిని సాధించే ప్రయత్నం చేయాలని మంచి నడవడికతో సమాజం పట్ల బాధ్యతగా నడుచుకోవాలని ఎలాంటి చెడు అలవాట్లకు గురై జీవితమును ఆగం చేసుకోవద్దని గురువుల సలహాలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కొనియాడారు ఆ తదుపరి 150 మందికి ఉచిత నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన చార్యులు రాములు సార్ ,, జిల్లా అధ్యక్షులు చెడుపల్లి కాశీరం ,, జిల్లా నాయకులు బొలికొండ లింగయ్య యాదవ సంఘం సభ్యులు తీరుగుడు రవి నాయిని బ్రహ్మ సంఘం సభ్యులు మేడిపల్లి పుల్లయ్య తదితరులుపాల్గొన్నారు

# మీడియా ముసుగులో కెసిఆర్ ఫ్యామిలీ పై అసత్య ప్రచారాలు చేస్తే ఖబడ్దార్

మహా టీవీ యాజమాన్యం వెంటనే క్షమాపణ చెప్పాలి

మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్



**శాలిగౌరారం ప్రభాతవార్త జూలై.03** శాలిగౌరారం లో ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా మానసిక క్షోభ పెట్టేలా మహా న్యూస్ అసత్య వార్తలు ప్రసారం చేసింది కెసిఆర్ కేటీఆర్ అభిమానులు చూస్తూ ఊరుకోరు కలిసి వాత పెడతాం కేసులకు మేము భయపడం తెలంగాణ ఉద్యమంలో నాపై 172 కేసులు పెట్టారు భయపడలే పోరాడి తెలంగాణ సాధించాము ఇవాళ తెలంగాణలో పోలీసులు కూడా కాంగ్రెస్ నాయకుల్లాగా పని చేస్తున్నారు పోలీసులకు అన్ని వడ్డీతో సహ చెల్లిస్తాం తుంగతుర్తి నియోజకవర్గంలో అయితే స్టేషన్లలో దందాలు నడుస్తున్నాయి అల్లకొల్లంగా తయారైంది తుంగతుర్తి ఈ పాపిష్టి కాంగ్రెస్ ఎందుకు వచ్చిందంటూ బోలోనే ఏడుస్తున్నారు నియోజకవర్గ ప్రజలు ఇక సీఎం రేవంత్ రెడ్డి కి కనీస అవగాహన లేదు ఆఫ్ నాలెడ్జి గాడు గోదావరి బేసిన్ కృష్ణ బేసిన్ అంటే ఏందో కూడా తెలియని మూర్ఖుడు సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన చేస్తుండు పొద్దున్న లేస్తే బిఆర్ఎస్ నాయకులపై సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తున్నారు. కాళేశ్వరం పేరుతో బదనాం చేస్తున్నారు ఇప్పటికీ కాళేశ్వరం మోటర్లు నడిపి నీళ్లు ఇవ్వొచ్చు కానీ ఇవ్వరు ఇక ఈ కార్ రేస్ కేసు లొట్ట పీస్ కేసు అందులో ఎలాంటి నిధులు దుర్వినియోగం జరగలేదు అయినా పదే పదే విచారణ పేరుతో కేటీఆర్ ని బదనం చేసే కుట్ర చేస్తున్నారు ఫోన్ టాపింగ్ కేసు ఇది ఒక డ్రామా ఎవరు ఇప్పటివరకు తమ ఫోన్ టాప్ అయిందని చెప్పడం లేదు అయినా దాన్ని సాగదీసి కేసీఆర్ ని బదనం చేసే కుట్ర చేస్తున్నారు ఆడవాళ్లను బజారులోకి లాగే ప్రయత్నం చేస్తున్నారు ఆడవాళ్లను కూడా రాజకీయాల కోసం బదనాం చేయడం దుర్మార్గం రాష్ట్రంలో ఎరువులు లేవు విత్తనాలు లేవు రైతులను నానా అవస్థలు పడుతున్నారు అయినా సీఎం రేవంత్ రెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు రైతు భరోసా కూడా అరకొరగా అమలైందిఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అయితగోని వెంకన్న గౌడ్ వెంకట్ రెడ్డి సర్వయ్య గుండా శ్రీనివాస్ బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మండల వ్యాప్తంగా ఘనంగా పీర్ల ఊరేగింపు

కట్టంగూర్, జూలై 3, ప్రభాతవార్త,



మొహర్రం పండుగను పురస్కరించుకుని కట్టంగూర్ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం పీర్లను ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా మండలకేంద్రమైన కట్టంగూర్ తో పాటు కలిమెర, అయిటిపాముల, బొల్లెపల్లి, చెర్వుఅన్నారం గ్రామాల్లో పురవీధుల గుండా మేళ తాళాలతో ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా పీర్ల నిర్వాహకులు వీధుల్లో పీర్లను ఊరేగిస్తుండగా ప్రజలు పీర్లకు మొక్కి నీళ్ల ఆరబోసి కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మన్సూర్, సయ్యద్ షకీల్. నాగరాజు, శివ, షబ్బీర్, మహ్మద్ మీరాజ్, అమీర్, సోహెల్, మోహిజ్, మున్ను, సమీర్, ఆసిఫ్ అలీఖాన్, చాంద్ పాషా, హుస్సేన్, నజీర్, అమీర్, రసూల్, పాషా, బాబా తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ తండు వీరయ్య సేవలు మరువలేనివి

సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



**నకిరేకల్. ప్రభాతవార్త. జూలై03** నకిరేకల్ మండలంమంగళపల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు తండు వీరయ్య కడవరకు కమ్యూనిస్టు అభిమానిగా పనిచేసిన కీర్తిశేషులు కామ్రేడ్ తండు వీరయ్య కి సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండు వీరయ్య చిన్ననాటి నుండి కడవరకు పార్టీని వీడకుండా అనేక ఒడిదుడుకులకు ఎదుర్కొని పార్టీకి లేని సేవ చేసిన వ్యక్తి సింగిల్విండో డైరెక్టర్గా విద్యా కమిటీ చైర్మన్గా వార్డు మెంబర్ గా తన సేవలను అందించినాడు ఇతడు పార్టీకి చేసిన సేవలను మరవలేనివి ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామెడీ కందాల ప్రమీల పార్టీ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ టౌన్ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు పార్టీ సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాశరావు ఒంటెపాక కృష్ణ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య శాఖ కార్యదర్శి మర్రి ఎల్లయ్య దూరేపల్లి ఎల్లయ్య బచుపల్లి లక్ష్మణరావు బొస్కొ యేసు నర్సింగ్ జోజి మర్రి బక్కయ్య పుట్ట రాములు మేడి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎల్ ఓ సి చెక్కు అందచేసిన ఏం ఎల్ ఏ వేముల వీరేశం

**చిట్యాల, జులై 3, ప్రభాతవార్త** చిట్యాల మున్సిపాలిటీ చెందిన సల్లా మత్యగిరి కూతురు దివ్య వైద్య ఖర్చుల నిమిత్తం మంజరైనా రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి ఎల్ ఓ సి చెక్కు ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గురువారం కుటుంబ సభ్యులకు చేశారు. ఈ కార్యక్రమంలో కాటం వెంకటేశం, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, గుడిపాటి లక్ష్మీ నరసింహ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న మల్లయ్య, కర్నాటి లింగస్వామి,బట్టు ఐలేష్, ఎద్దులపురి కృష్ణ, ఎరువుల పరమేష్, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, కుక్కల మోహన్, దేశపాక రాజేష్, కొసనం అశోక్, సల్ల రాజు తదితరులు ఉన్నారు.



# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి



**చిట్యాల, జులై 3, ప్రభాతవార్త** మున్సిపాలిటీలోని ప్రతి ఇంటిలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షి ంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ సూచించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం మొక్కలు నాటారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా చేసి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఇంటి పన్నులు, నల్ల బిల్లులు సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్, కెనరా బ్యాంక్ మేనేజర్ అనిర్ బాన్ బిస్వాన్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్ రోకోను విజయవంతం చేయాలి

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 3** బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జూలై 17న జాగృతి ఆధ్వర్యంలో చేపట్టబోయే రైల్ రోకోను విజయవంతం చేయాలని తెలంగాణ జాగృతి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్ డా"టీజీ లింగం గౌడ్ పిలుపునిచ్చారు.గురువారం జాగృతి అధ్యక్షురాలు కవిత సమక్షంలో రైల్ రోకో పోస్టర్ ను ఆవిష్కరించి ఆమెకు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జులై 17న బీసీ బిల్లు సాధించేందుకు రైల్ రోకో చేపట్టామని, రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడ గట్టామని, బీసీ బిల్లు పైన బిజెపి, కాంగ్రెస్ చొరవ తీసుకోవాలి కోరుతున్నామని అన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్



**నల్లగొండ ప్రభాతవార్త జూలై 3:** అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తింపు రద్దు చేయాలని నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో పాఠశాల లక్షల రూపాయలు ఫీజులు టెక్నో ఈ టెక్నో స్పార్క్ బ్యాచ్ అని పేద బడుగు బలహీన వర్గాల కి చెందిన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణ పేద బిడ్డల దగ్గర లక్షల రూపాయలు వసూలు చేయడం చాలా దుర్మార్గం ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దౌర్భాగ్యకరమని బడుగు బలహీన వర్గాలకి చెందిన వారికి విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో నర్సరీకే రూ. 30వేల డొనేషన్ తీసుకుంటూ ఏడవ తరగతి లోపు విద్యార్థులకు రూ. 70,000 ఆపై విద్యార్థులకు లక్షల రూపాయలు వసూలు చేస్తు ఒకే బ్యానర్ తో పర్మిషన్ తీసుకొని మూడు నాలుగు స్కూల్స్ పాఠశాలలు నడుపుతూ బుక్స్ నోట్స్ యూనిఫాం అని విక్రయిస్తూ కనీస మౌలిక వసతులు లేవన్నారు. క్రీడా ప్రాంగణాలు లేవనీ, బిల్డింగ్ కమర్షియల్ కాంప్లెక్స్ లో స్కూల్ నడుపుతున్నారని అలాంటి వాటిని గుర్తించి వెంటనే రద్దు చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల తల్లి దండ్రులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్, గౌరవ సలహాదారులు కందుల విజయ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు బుకారెడ్డి, సింగారం అజయ్ కుమార్, రాష్ట్ర కోఆర్డినేటర్ బాకీ తరుణ్, జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న, జిల్లా కోఆర్డినేటర్ వినోద్ చారి, యూత్ పట్టణ అధ్యక్షులు యశ్వంత్, కోఆర్డినేటర్ చరణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మారేపల్లి శివ, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె ను విజయవంతం చేయండి

ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య




**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 3:** నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణకై, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని దేశ వ్యాప్తంగా జూలై 9న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మె ను విజయవంతంచేయాలని ఐఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయం శ్రామిక భవన్ లో ఐఎఫ్ టి యు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతంలో భారత కార్మిక వర్గం అనేక సమస్యలను ఇంకా ఎదుర్కొంటూనే ఉన్నారని అన్నారు. దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం 50 కోట్లపైగా ఉన్నారని, వీరికి ఉన్నటువంటి హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నారని అన్నారు. కార్మిక చట్టాల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, కనీస వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై సార్వత్రిక సమ్మె జరుగుతుందని అన్నారు. వ్యాపార లాభాపేక్షతో పని గంటలను పెంచుతున్నారని, 8 గంటల పని దినాన్ని పరిరక్షి ంచాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం కార్మికులకు కనీస వేతనం రూ. 26.000 ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అసంఘటిత కార్మికులైనా ఆటో, మోటారూ రంగ కార్మికులు, హమాలీ కార్మికుల జీవితాలకు సామాజిక భద్రత లేదని వారికి సమగ్రమైన సామాజిక భద్రత చట్టాన్ని రూపొందించాలని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పనున్నారని, దీనితో కార్మికులు సంక్షేమ పథకాలు కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. సంక్షేమ పథకాలు పొందటానికి ప్రభుత్వం అనేక కోర్రీలు పెడుతుందని, ఇది కార్మిక వర్గానికి తీవ్రనష్టకరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కార్మిక సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని, కేజీబీవీ , మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. అగ్నిప్రమాద నివారణ చర్యలు చేపట్టకపోవడంతో పరిశ్రమలలో కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని, రాష్ట్రంలో 600 పైగా ప్రమాదాలు జరిగిన చర్యలు లేవని, చనిపోయిన కార్మికుల కుటుంబా లను ఆదుకోవాలని, ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని కోరారు. కార్మికులు జులై 9న జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సమావేశంలో ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్, జిల్లా నాయకులు ఉంగరాల నరసింహ, మాగి క్రాంతి జక్కుల సురేష్, పొట్లపల్లి రామకృష్ణ, శంకర్ నాంపల్లి, వీరేష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

*డిండి, జూలై 3, ప్రభాతవార్త*



,దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ జన్మదిన వేడుకలను గురువారం డిండి మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిండి మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి ్మ తిరుపతి, యువజన కాంగ్రెస్ డిండి మండల అధ్యక్షులు గద్దమీది సాయి, యువజన కాంగ్రెస్ డిండి మండల వైస్ ప్రెసిడెంట్ ఎలిమినేటి వెన్నెల, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుమిత్ రెడ్డి, వంకేశ్వరం వెంకటయ్య, బాధమోని శ్రీనివాస్,మహ్మద్ ఖలీమ్, పల్ల ప్రభాకర్ రెడ్డి, చింతపల్లి నరేష్, నూకం వెంకటేష్, పొలం లక్ష్మణ్, భీముడు, కయ్యుమ్, ఉమర్, వావిల్లా సలయ్య, వావిల్లా అంజి, తీజ్ నాయక్, కిషన్, జంతుక వెంకటయ్య, రాజు, మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**కట్టంగూర్, జూలై 3, ప్రభాతవార్త,** కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ కు అనుకూలంగా వ్యవహరించడంతో కార్మికవర్గం తీవ్ర ఇబ్బందు లు ఎదు ర్కొంటుందన్నా రని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. గురువారం మండల కేంద్రం లోని వై.వి.ఆర్.ఫంక్షన్ హాల్లో జరిగిన నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సీఐటీయూ సమావేశం లో ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణల చట్టం రద్దు చేయాలని, రాష్ట్రాల పై పెత్తనాన్ని ఆపాలని అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను దేశంలో బీజేపీ ప్రభుత్వం కాల రాస్తు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. దేశంలో ఆర్ఎస్ఎస్ ఎజెండాను బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ లో జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు చింతపల్లి భయ్యన్న, పెంజర్ల సైదులు, జిట్టా నగేష్, ఆదిమల్ల సుధీర్, వంటెపాక వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షులు పొన్న అంజయ్య, ఆశా వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్స్ జిల్లా నాయకురాలు అరుణ, అబ్బగోని చంద్రమ్మ, ట్రాన్స్పోర్ట్ జిల్లా నాయకులు పొడిచేటి లింగయ్య, శ్రామిక మహిళ కన్వీనర్ చెరుకు జానకి, పారిశ్రామిక కార్మిక సంఘ నాయకులు పబ్బు స్వామి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గడపాటి ఎల్లయ్య, మురముల రామాలి నాయకులు కొంపల్లి నాగరాజు తదితర కార్మిక రంగాల నాయకులు పాల్గొన్నారు.




# నల్లగొండ




## ఇరుకు గదిలో అంగన్వాడీ కేంద్రం నిర్వహణ

అంగన్వాడి భవనం,ఆయాను నియమించాలి



**నల్గొండ రూరల్ జూలై 03, ప్రభాత వార్త:** నల్గొండ మండలం ఖాజీ రామారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం సమస్యలకు నిలయంగా మారిందని చిన్నారుల తల్లులు వాపోయారు. వారు మాట్లాడుతూ.. ఇరుకు గదిలో అంగన్వాడి కేంద్రం నిర్వహిస్తున్నారని, చిన్న గదిలో గ్యాస్ బండ, సరుకులతో పాటు చిన్నారులను కూర్చోబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరుకు గది కావడంతో కనీసం కూర్చోడానికి కూడా జాగలేదని, చిన్నారుల చూసుకోవడానికి ఆయా లేదని, అంగన్వాడి టీచర్ ఒక్కతే పిల్లల నిర్వహణలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంబంధిత అధికారులు నూతన అంగన్వాడీ భవనాల నిర్మించి ఇటీవల ఖాళీ అయిన ఆయా పోస్టును భర్తీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పెద్ద సూరారం వద్ద “రేడియం సేఫ్టీ స్ప్రింగ్ కోన్స్ ఏర్పాటు

*నల్గొండ రూరల్ జూలై 03, ప్రభాతవార్త:*



నల్గొండ మండల పరిధిలోని పెద్ద సూరారం గ్రామ సమీపంలో నకిరేకల్ పెద్ద సూరారం జాతీయ రహదారి (565) పై “రేడియం సేఫ్టీ స్ప్రింగ్ కోన్స్“ ఎస్సై వి. శంకర్ గురువారం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ప్రమాదాలు జరిగే ప్రదేశాలను (యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్స్) గుర్తించామని దానిలో భాగంగానే రేడియం సేఫ్టీ స్ప్రింగ్ కోన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి గమ్యాన్ని సురక్షి తంగా చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులు వ్యవసాయ ట్రాక్టర్ల దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పొలాలు దున్నిన తర్వాత అక్కడే ట్రాక్టర్లు ఉంచకుండా ఇంటి వద్దకు తీసుకొచ్చుకోవాలని సూచించారు. పొలాల వద్ద ట్రాక్టర్లు ఉంచడంతో బ్యాటరీలు, వీల్స్, డీజిల్ దొంగతనం జరుగుతుందని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 5న సహకార మంత్రిత్వ శాఖ సాధించిన విజయాలపై ఎంజీయూలో జాతీయ సెమినార్

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 3 :** అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలై 5న ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోపరేటివ్ మేనేజ్మెంట్ సహకారంతో సహకార మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం సాధించిన విజయాలపై ఒక రోజు జాతీయ సెమినార్ నిర్వహించనున్నారు. ఈ జాతీయ సెమినార్ లో కో ఆపరేటివ్ వ్యవస్థ పునరుద్దరణకు భారత ప్రభుత్వం గైకొన్న 60 విప్లవాత్మక చర్యలపై, గత నాలుగేళ్లలో సహకార వ్యవస్థలో సంస్కరణలు, రైతు ఉత్పత్తి సంస్థలు, మహిళా సాధికారత, సహకార వ్యవస్థ ద్వారా ఉపాధి అవకాశాలపై చర్చించనున్నారు. జాతీయ సెమినార్ చైర్మన్ గా ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్, కామర్స్ అధ్యాపకులు ఆచార్య ఆకుల రవి, ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి డైరెక్టర్ గా వ్యవహరించనున్నారు.

# గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం.: ప్రభుత్వ విప్

*తుర్కపల్లి, జూలై 3 ప్రభాతవార్త*

గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం సుక్య తండాలో,బబ్లు నాయక్ తండాలో ,ధర్మారం , ములకలపల్లి గ్రామాల్లో అంగన్వాడి భవనాలకు . బిలియా నాయక్ తండాలో ఎస్టి కమ్యూనిటీ భవనం, మల్కాపూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవనం, వాటర్ ఫిల్టర్ను ప్రారంభించారు. దత్తాయపల్లిలో గౌడ కమ్యూనిటీ భవనం, గుజ్జవానికుంట తండాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలను సందర్శించారు. ధర్మారం నుండి బిలియా నాయక్ తండకు వేస్తున్న బీటీ రోడ్డును పరిశీలించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు . అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా 6 గ్యారంటీలను విడుదలగా అమలు చేస్తున్నామని అన్నారు. మొదటి విడతలో ఆలేరు నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసినట్లు, వాసాలమర్రి గ్రామంలో అదనంగా 130 ఇండ్లను మంజూరు చేసినట్టు తెలిపారు. సైదాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మొదటిగా పూర్తి చేసుకున్న బాల మల్లయ్య గృహప్రవేశానికి మంత్రి తో కలిసి ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో మొదటిగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని



గృహప్రవేశం చేసే వారికి యాటతోపాటు కుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలను అందజేసినట్టు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మొదటగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న వారి గృహప్రవేశానికి వెళ్లి యాటను, పట్టు వస్త్రాలను దంపతులకు అందజేస్తానని అన్నారు. ఇతరులు గృహప్రవేశానికి పిలిస్తే దంపతులకు పట్టు వస్త్రాలను సొంతంగా అందజేస్తానని అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. 10 ఏళ్ల పాలనలో గత ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇండ్లు, ఒక్క రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. విద్యా, వైద్యం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. పేదలు చదువుకోవడానికి రెసిడెన్షియల్, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యార్థులకు హాస్టల్లో సన్నబియ్యంతో పాటు మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పంచినా ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఐదేళ్లలో గ్రామంలో ఇల్లు లేని పేదలకు ఇండ్లను అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఇండ్లు అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఒక వైపు సంక్షేమం ఒకవైపు అభివృద్ధి తో నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తున్నామని అన్నారు .10 ఏళ్ల పేదోడి కల నెరవేరిందని అన్నారు. రోజు గ్రామము, మండలాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం చూపుతున్నామని అన్నారు. రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆశీర్వదించాలని అన్నారు. ఒక్కొక్కటిగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పనులు చేసుకుంటూ పోతుంటే ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మరో నెల రోజుల్లో నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారౌ అర్హులందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందేంతవరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ,నాయకులు ధనావత్ భాస్కర్ నాయక్, దేవరుప్పల ఐలయ్య ,దొనికేన వెంకటేష్ యాదవ్, రామగోని వెంకటేష్ గౌడ్, రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్, బొత్త రాములు, వల్లపు రమేష్, సోన్నాయిల రఘు, ఎలగల వెంకటేశ్వర్లు, గడ్డమీది నిఖిల్, బోరెడ్డి మహిపాల్ రెడ్డి ,ఎరుకల వెంకటేష్ గౌడ్, భూక్య సంతోష్ నాయక్, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సంక్షోభంలో పండ్లతోటల రైతులు

*నడిగూడెం, జూలై 3, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో వరి తర్వాత రెండో పంటగా పండ్ల తోటలు సాగవుతున్నాయి. ఉద్యానవన శాఖ లెక్కల ప్రకారం ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలు బత్తాయి, మూడు లక్షల ఎకరాలు నిమ్మ, రెండు లక్షల ఎకరాల్లో మామిడి ,బొప్పాయి ,అరటి, తోటలు సాగవుతున్నాయి. గత పది సంవత్సరాలుగా పకృతి వైపరీత్యాలతో పండ్ల తోటల రైతులు తీవ్రంగా నష్టపోతున్న సంబంధిత అధికారులు పరిహారం అందించడంలో పూర్తిగా విఫలమైనరనే విమర్శలు సర్వత్ర రైతుల నుండి వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఏటా అకాల వర్షాలు, వడగండ్ల వానలు, మంచు ,చలి తీవ్రతకు, ఆలస్యంగా పూత రావడం, కోత సమయంలో పెనుగాలులు సంభవించి పండ్ల తోటల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సంవత్సరం, నాలుగు సార్లు, అకాల వర్షాలు, పెనుగాలులకు మామిడి చెట్లు నేలకొరిగి రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న పరిహారం నేటికీ అందని పరిస్థితి కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సబ్స్టేషన్లలో, కాన్పూర్ ఐఐటి విద్యార్థులు తయారుచేసిన వాతావరణం మిషన్లు పనిచేయక రైతులకు పరిహారం అందని పరిస్థితి. తెలంగాణ ప్రభుత్వానికి పండ్ల ఉత్పత్తి ద్వారా లక్షల ఆదాయం వస్తున్నప్పటికీ , పండ్ల తోటల రైతులకు ఇస్తున్న సబ్సిడీలను తగ్గిస్తూ , మార్కెట్ సౌకర్యం కల్పించకుండా, మద్దతు ధర ఇవ్వకుండా, రైతు ప్రభుత్వాలు అని చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని రైతులు రైతు సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ప్రభుత్వము మార్కెట్ సౌకర్యం కల్పించకపోవడంతో సూర్యాపేటలో ఉన్న ఫ్రూట్ మార్కెట్ దళారులకు, అమ్మి,మామిడి రైతులు పైసల కోసం నెలలు తరబడి తిరుగుతున్న వ్యాపారులు ఇవ్వని పరిస్థితి కొనసాగుతుంది. సూర్యాపేటలో ఉన్న ఇద్దరు వ్యాపారులు రత్నవరం రామాపురం గ్రామాల్లో ఉన్న వ్యాపారుల వద్ద



కొనుగోలు చేసి సంవత్సరము పొడవునా, డబ్బులు ఇవ్వకుండా, రైతులను చెప్పులు అరిగేలా తిప్పుకుంటున్నారని పలువురు రైతులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఉద్యానవన శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, సూర్యాపేటలో మామిడి ,నడిగూడెంలో నిమ్మ మార్కెట్ ఏర్పాటు చేయాలని , నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు వాతావరణ ఆధారిత భీమా ను అమలు చేయాలని, నిలిపివేసిన ఫల సాగర్ పథకాన్ని పునరుద్ధరించాలని , పకృతి వైపరీత్యాలతో,నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఎకరాకు 50 వేలు పరిహారం ఇవ్వాలని, పండ్ల తోటల రైతులు, పండ్ల తోటల రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరాంజనేయులు కోరారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. జూలై 03 ప్రభాతవార్త:*

మట్టపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ్మ చెంచులక్ష్మి ్మ సమేత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో బంగారం దుకాణం ప్రారంభం

*గరిడేపల్లి, జూలై 3, ప్రభాతవార్త :*



గరిడేపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన బంగారు నగల దుకాణాన్ని గురువారం ఎస్ఐ చలి కంటి నరేష్ ప్రారంభించారు. దినదిన అభివృద్ధి చెందుతున్న గరిడేపల్లిలో బంగారు నగల దుకాణాన్ని ఏర్పాటు చేయడం పట్ల సంబంధిత యాజమాన్యాన్ని అభినందించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, గుండు గురవయ్య, మాజీ సర్పంచ్ కాశయ్య, రామ్ సైదులు, బండ వెంకట నర్సిరెడ్డి, పాస్టర్ సుధాకర్, దేవదానం, ప్రొప్రైటర్ మీసాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి...



*ఆలేరు జులై 3 ప్రభాతవార్త*

ఆలేరు పట్టణంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలు ఫౌండేషన్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ అన్నారు.. గురువారం ఆలేరు పట్టణంలో మండల విద్యా వనరుల కేంద్రం ఎంఈఓ లక్ష్మి ్మకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న కనీసం ప్రైవేట్ స్కూల్ లను తనిఖీ చేయడం లేదని, ప్రైవేట్ పాఠశాలలో కనీస మౌలిక వసతులు అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేరని అట్టి ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు నందగంగేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలువల వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, బీజేవైఎం పట్టణ కార్యదర్శి ఆలేటి ప్రదీప్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి సంపత్, దాసి మహేష్, జన్నె శ్రీను, పరశురాములు, సిద్ధులు,శివకుమార్, పాల్గొన్నారు

## వార్డు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

*ఆలేరు జులై 3 ప్రభాతవార్త*



ఆలేరు నగర పురపాలక సంఘం ప్రజలకు వార్డు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఏ భాస్కర్ రావు తెలిపారు. గురువారం వన మహోత్సవం వందరోజుల ప్రణాళికలో కార్యక్రమానికి హాజరై మున్సిపల్ కార్యాలయంను సందర్శించరు. ఈ సందర్భంగా వార్డు అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్షా సమావేశం లో బిస్మెంట్ లెవెల్ నిర్మాణం పూర్తయిన వారికి డబ్బులు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కార్యాలయం ముందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ జగన్,యాదగిరి, బిల్ కలెక్టర్ ఏలియ్య, ప్రసాద్, పరమేష్, నాయకులు ఎగ్గిడి శ్రీశైలం, కొన్నే మల్లేశం, ఆర్ సీ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఆటో డ్రైవర్లు

*ఆలేరు జులై 3 ప్రభాతవార్త*



ఆలేరు పట్టణం లో ఆటో డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఆటో డ్రైవర్ అడ్డ ముందు డ్రైవర్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో అన్నం సిద్దులు,ఎండీ గౌస్,ఎండీ జాఫర్,ఇక్కిరి శ్రీహరి, సిద్దులు,తదితరులు పాల్గొన్నారు.

## హిందు ముస్లింల ఐక్యతతో పీర్ల పండుగ

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 3 ప్రభాతవార్త*



రాష్ట్రంలో హిందు ముస్లింలు ఐక్యతతో జరుపుకునే పండుగ పీర్ల పండుగ అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లి కార్జున్‌రావు అన్నారు. గురువారం ప్రతి సంవత్సరం మాదిరిగా పట్టణంలో నిర్వహిస్తు న్న పీర్ల పండుగ ఉత్సవాలలో ఆయన మా ట్లాడుతూ హిందు ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో కలిసి మెలిసి ఈ పండుగరోజు పీర్లగుండంలో పీర్లను ఎత్తుకొని ప్రార్థిస్తూ తమ మొక్కులు తీర్చుకుం టారని అన్నారు. ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ముజావర్ షేక్ సైదామేస్త్రీ, ఇతర ముజావర్లను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కోలపూడి యోహాన్,ఎడవెల్లి వీరబాబు, వెలిదండ వీరారెడ్డి, అనిల్, చలికంటి గణేష్,ముజావర్లు మోయిన్,నాగుల్‌మీరా, మీరాపాషా, చాం ద్‌పాషా పాల్గొన్నారు.

# మూగ పోయిన ప్రజా గొంతుక

త్రిపురారం. ప్రభాతవార్త:



తెలంగాణ మలి ఉద్యమ కళాకారుడు, ప్రజా గాయకుడు కలకొండ శ్రీనివాస్( బొట్టు శీను )(44) గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. మండలంలోని మాటూర్ గ్రామానికి చెందిన ఆయన బొట్టు శీనుగా జిల్లా వ్యాప్తంగా సుపరిచితుడు. ఆయన బుధవారం రాత్రి అధిక రక్తపోటుకు గురి అయి అపస్మారక స్థితికి వెళ్లడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తు ది శ్వాస విడిచారు. తెలంగాణ మలి ఉద్యమ సమయంలో ధూంధాం, ఆట పాట, తదితర కార్యక్రమాలతో పల్లెలతో ఆటో పలుకళా వేదికలపై అనేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ప్రధాన భూమిక పోషించిన ఆయన పాటే ప్రాణంగా ఆయనఊపిరి ఆగేంతవరకు నమ్మిన సిద్ధాంతాల కొరకు తెలంగాణ,పల్లె నేపథ్యాలను, ప్రజా సమస్యలను తమ కథా వస్తువులుగా ఎంచుకొని ఎన్నో కార్యక్రమాలలో తమ ప్రతిభను ప్రదర్శించి పలువురిని ఆకట్టుకున్నారు. కాలుకు గజ్జె క ట్టి గొంగ డిభుజాన వేసి గాయకుడుగా ప్రజా కళాకారుడిగా గత రెండు దశాబ్దాలుగా ప్రజా కళాకారుడిగా పలువురి మండలం పొందిన ఆయన తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక కళామండలి సభ్యులకు ఇచ్చే ఉద్యోగ అవకాశాన్ని పొంద లేకపోయారు. మంచికి మారుపేరుగా పలువురి మన్ననలు పొందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన ఆయన తమ దైనందిన కార్యక్రమాలు కొనసాగిస్తూనే కళ లను ఆరాధించి అభిమానించే ఆయన లేని లోటు కళామతల్లికి తీరనిదన్నారు. ఆయనకు భార్య సుజాత, కుమారుడు సిద్దు ఉన్నారు. ఆయన మృతి పట్ల పలువురు కళాకారులు, కళాభిమానులు ప్రజా, కుల సంఘాలు తమ సంతాపాన్ని వ్యక్తం చేశాయి.

# విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న పలు సౌకర్యాలను వివరిస్తూ, వాటిని వినియోగించుకుని క్రమశిక్షణతో నడుచుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దాతృ త్వంతో 106 మంది విద్యార్థిని, విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకొని ఉపాధ్యాయుల అందిస్తున్న విద్యను చక్కగా అభ్యసించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతు లు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్ల రవికుమార్ యాదవ్, ఉపాధ్యాయుని



ఉపాధ్యాయులు వీరారెడ్డి మేం డే వెంకట్, శ్రీ నయ్య, పద్మ, వెంకన్న పులిజాల విష్ణు కుమార్,శ్రీనివాస్ సైదా నాయక్, లక్ష్మీ మ్మనరసయ్య, జానకమ్మ, పద్మావతి, గీతారమణి, ఏడుకొండలు, సరోజ తదితరులున్నారు

# బీసీ గురుకులాల ఆర్ సి ఓ గా బీసీని నియమించాలి

### . రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడి యాదవ్

మిర్యాలగూడ. జులై 3 ప్రభాత వార్త

నల్గొండ జిల్లా బీసీ గురుకులాల ఆర్ సి ఓ గా బీసీ ఉద్యోగిని నియమించాలని బీసీ విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకులాల సెక్రెటరీ బడుగుల సైదులు ని హైదరాబాద్ లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ లు మాట్లాడుతూ ప్రస్తుత ఆర్సిఓ విధుల పట్ల నిరక్ష ్యల్ల వహిస్తూ, ఉద్యోగుల నియామకలలో రోస్టర్ పద్ధతి



విస్మరించి బీసీ అభ్యర్థులకు అన్యాయం చేసినట్లు ఆరోపించారు. రిజర్వేషన్ నిబంధనలు అతిక్రమించిన ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించి బీసీ అభ్యర్థులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్, చిలకల మురళి, చిమట రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ లు ప్రభుత్వాల బిక్ష కాదు

మిర్యాలగూడ. జులై 3 ప్రభాతవార్త




స్కాలర్షిప్ లు ప్రభుత్వాల బిక్ష కాదు విద్యార్థుల హక్కుఅని పీ డీ ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పూలే పవన్. టి ఎస్ యు జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి లు అన్నారు. బకాయి ఫీజుల విడుదల కోరుతూ గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పి డి ఎస్ యు విద్యార్థులు చేపట్టిన ధర్నానుద్దేశించి వారు మాట్లాడారు. ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. నేడు అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి అవుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ప ఇవ్వకుండా కాలయాపన చేస్తుంది అన్నారు. 7200 కోట్ల రూపాయలను విడుదల చేయకుండా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేయనుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇతర సంక్షేమ పథకాలకు నిధులు చెల్లిస్తున్న ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్షిప్లకు , ఫీజు రియంబర్స్మెంట్లకు నిధులు విడుదల చేయక పోవడం శోచనీయం అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ప రియంబర్స్మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. డొనేషన్లు తీసుకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు ఎస్.కె సోయల్, మాధవి, స్వాతి, ఉమామహేశ్వరి, స్వప్న, రాజు, వెంకటేష్, ప్రభాకర్, లతోపాటు ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జ్వాలా వెంకటేశ్వర్లు, విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు హరి, ప్రజా సంఘాల వేదిక నాయకులు రామన్న, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు బొంగరాల నరసింహ, నాయుడు తదితరులు సంఘీభావం తెలిపి పాల్గొన్నారు




# ట్రేడ్ లైసెన్సు మంజూరు చెయ్యాలి

మిర్యాలగూడ. జులై 3 ప్రభాతవార్త



వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగముగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ లు మంజూరు చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మున్సిపల్ రెవిన్యూ సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వ్యాపార స్తులకు ట్రేడ్ లైసెన్స్ ఇవ్వడం తో పాటు రెన్యువల్ చేయాలని కోరారు. ఆస్తి పన్నుల వసూలు కు వార్డుల వారీగా లిస్ట్ తీసి వార్డు ఆఫీసర్స్, బిల్లు కలెక్టర్లు పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. అదేవిదంగా ప్రభుత్వ భవనాల పన్ను బకాయిల వసూల్ కు నోటీస్ లు పంపాలన్నారు. ఆస్తి, నీటి పన్నులతో పాటు ట్రేడ్ లైసెన్స్, అడ్వర్టైజ్మెంట్ పన్నులు సకాలము లో చెల్లించి, పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలను కోరారు . కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ జీ. జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్. వెంకట రమణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఆర్.సాంబయ్య, యం .ఏ. మాజిద్ ఖాన్, శంకర్, సంగీత, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ. జులై 3 ప్రభాతవార్త



మహబూబ్ న గర్ మార్కెట్ కార్యదర్శి భాస్కర్ పై దాడి చేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని టీఎన్జీవోఎస్ వ్యవసాయ మార్కెట్ కమిటీ జిల్లా అధ్యక్షులు బాల్ శెట్టి మధు బాబు గౌడ్ అన్నారు. దాడిని ఖండిస్తూ గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగి భాస్కర్ పై మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆ కారణంగా దాడి చేయడం శోచనీయమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంఘం ఆధ్వర్యంలో మార్కెటింగ్ శాఖామంత్రి, డైరెక్టర్ కు వినతిపత్రాలు సమర్పిస్తూ బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు ఈ. వెంకటేశం( ఉన్నత శ్రేణి కార్యదర్శి). సూపర్ వైజర్లు శ్రీహరి, శ్రీకాంత్, సుజాత, రమా, ఉమా, స్రవంతి, చెన్నా నాయక్, నాగార్జున చారి తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచారగృహంలో పోలిసుల తనిఖీ

## అరుగురు మహిళలు, ఇద్దరు విటుల అరెస్ట్

మిర్యాలగూడ. జులై 3 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండల పరిధిలోనిగూడూరు గ్రామ శివారులోని ఓ వ్యభిచార గృహంలో గురువారం రాత్రి మిర్యాలగూడ రూరల్ పోలీసులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సక్కుబాయి అనే మహిళ తన ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించి ఇద్దరు విటులతో పాటు ఆరుగురు మహిళా బాధితులను అదుపులో కి తెసుకున్నట్టు రూరల్ సీఐ ప్రసాద్ తెలిపారు. వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లు, వెయ్యి నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు

# మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావుని కలిసిన భాస్కర్

హాలియా, ప్రభాతవార్త, జూలై

బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రారావును నల్గొండ జిల్లా బిజెపి ఎస్టీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి కేతావత్ భాస్కర్ నాయక్గురువారం మర్యా దపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ రామచంద్రరావుకు పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలియజేశారు.



# కార్పోరేట్ శక్తులకు ప్రజా సంపదను దోచిపెడుతున్న కేంద్రం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 3 (ప్రభాతవార్త)



భారతదేశంలో సామాన్యులు, పేదలు, కార్మిక వర్గాలకు మేలు చేయకుండా ప్రజాసంపదను కార్పోరేట్ శక్తులకు, పెట్టుబడిదారీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం దోచిపెడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐటియు సి అనుబంధ కార్మిక సంఘ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో 72 శాతం మంది పేదలు, బడుగు వర్గాలు పన్నులు చెల్లిస్తుంటే వచ్చిన ఆదాయాన్ని బడా కార్పోరేట్ శక్తులకు ప్రభుత్వం అందించి వారిని ఇంకా మరింతగా కార్పోరేట్ భూస్వాములుగా మా ర్చేందుకు అనుకూలమైన విధానాలు అమలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో సెక్యులర్ విధానాన్ని పక్కనబెట్టి మత రాజకీయాలు చేస్తూ బిజెపి ప్రభుత్వం మోసం చేస్తుందని ఆయన అన్నారు. ఈనెల 9న జరిగే దేశవ్యాప్త అన్ని కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షు డు జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్,జక్కి [illegible] శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి, ఎస్‌కె.హుస్సేన్, గూడెపు మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల అక్రమ దోపిడీని అరికట్టాలి

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 3 (ప్రభాతవార్త)





హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలని భారతీయ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్, నియోజకవర్గ అధ్యక్షుడు పల్లెపంగు నాగరాజు అన్నారు. రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నియోజకవర్గకేంద్రంలోని హు జూర్‌నగర్ పట్టణంలో పలు పాఠశాలలను సందర్శించి వారు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు నియంత్రణ లేకుండా పుస్తకాలు, టైలు, బెల్టులు వంటి వి అనుమతి లేకుండా అమ్ముకోవడంతోపాటు వేలాది రూపాయలు ఫీజుల రూపంలో దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్పీ క్యాంప్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సరైన త్రాగునీటి వసతితోపాటు టాయ్‌లెట్స్ లేక విద్యార్థు లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం అందించి కడుపునింపితే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దొడ్డు బియ్యం ఇస్తూ విద్యార్థులకు సక్రమమైన మధ్యాహ్న భోజనం అందించడం లేదని విమర్శించారు. అనంతరం పట్టణంలోని శ్రీచైతన్య కార్పోరేట్ పాఠశాలలో అనుమతి లేకుండా అమ్ముతున్న పుస్తకాల గోడౌన్‌ను విద్యాధికారులకు ఫిర్యాదు చేసి సీజ్ చేయించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్‌కు మార్, రాంసైదులు,నందిపాటి అంబేద్కర్, జనిగ వినయ్‌కుమార్,జక్కుల వెంకటేశ్వర్లు, రాజశే ఖర్‌రెడ్డి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ దినోత్సవ ఆవిర్భావ వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 3 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ పట్టణంలోని గుడ్‌న్యూస్ చర్చి ఫాదర్ ఊట్కూరి రాజు నివాసంలో గురువారం సెయింట్ థామస్ హతసాక్షి దినోత్సవం సందర్భంగా భా రతదేశ క్రైస్తవ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు శిష్యులలో ఒకరైన సెయింట్ థామస్ క్రీ.శ.72లో మైలాపూర్‌లో హతసాక్షి (హత్య)కు గురై మరణించిన రోజును క్రైస్తవ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. భారతదేశానికి వాస్కోడిగామాసముద్రమార్గాన్ని కనిపెట్టక ముందు నుండే భారతదేశంలో క్రైస్తవ మతం ఉందని పాత నిఘంటువు బైబిల్‌లో పేర్కొనడం జరిగిందని అన్నారు.

## బిజెపిలోనే నిజమైన సామాన్య కార్యకర్తలకు గుర్తింపు



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 3 (ప్రభాతవార్త)

భారతీయ జనతాపార్టీలో పనిచేసే నిజమైన సామాన్య కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది అనటానికి నిదర్శనం సూర్యాపేట జిల్లా నల్లబండ గూడెంకు చెందిన నారపురాజు రామచందర్‌రావు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించబడటమే అని బిజెపి పట్టణపార్టీ అధ్యక్షుడు కొండా హరీష్‌గౌడ్ అన్నా రు. గురువారం బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో నరేంద్ర మోడీ నాయకత్వం లో బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతుందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీ అనుబంధ సంఘాలతోపాటు పార్టీలో వివిధ హోదాలలో పనిచేసిన రామచందర్‌రావును నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు,నాయకులు గుండా గోపి,కొల్లోజు నాగేంద్రచారి,చుక్క హరీష్,భైరు సతీష్,బల్వంత్ సింగ్,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవ





మేళ్లచెరువు జూలై 3 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవములు, పంచామృత అభిషేకములు, హారతులు, శ్రీదత్తాత్రేయస్వామి వారికి పాలాభిషేకములు, సహస్రనామ అర్చనలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరి గాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలంతా శాంతియుతంగా కలిసి మెలిసి ఉండాలి



మేళ్లచెరువు జూలై 3 (ప్రభాతవార్త)

మండలంలోని రామాపురం గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ప్రజా భరోసా కార్యక్రమాలలో ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా శాంతియుతంగా, మంచి ప్రవర్తనతో కలిసి మెలిసి జీవించాలని కోరారు. క్షణికావేశంతో, స్వార్థంతో, అత్యాశతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని, నేరాలకు పాల్పడవద్దని అన్నారు. మహిళలను గౌరవించాలని, చట్టాలు బలోపేతంగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు మంచి ప్రవర్తన కలిగి ఉండాల ని అన్నారు. సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలు, చట్టాల అమలు, జైలుశిక్షలు, న్యాయస్థానముల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు,పోలీస్‌శాఖ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## కొమరయ్య వర్ధంతిని విజయవంతం చేయండి

నేరేడుచర్ల జూలై 3 (ప్రభాతవార్త)



ఈనెల 4న నిర్వహించే దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య గురువారం కోరారు. భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో ఒరిగిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య చేసిన ఆత్మ బలిదానంతో తెలంగాణ పోరాటంలో శ్రీకారం చుట్టి నిజాం నవాబు తరిమికొట్టిన చైతన్యాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీ సంఘం జిల్లా నాయకులు అంబటి బిక్షం పాల్గొన్నారు.

## 100 ప్రణాళికలో మంచినీటి ట్యాంకుల పరిశుభ్రం



నేరేడుచర్ల జూలై 3 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 ప్రణాళికలో భాగంగా 32 వ రోజు గురువారం మంచినీటి ట్యాంకులను పరిశుభ్రం చేశారు, వివిధ వార్డుల లో డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు ,మురుగు కాల్వలు పూడికలు తీయించారు, పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు .వీధి వ్యాపారులకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు. 14 వ వార్డు చింతబండ లో నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించారు ,పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించి స్పెషల్ డ్రైవ్ చేపట్టారు,పట్టణ పరిధిలోని మంచినీటి ట్యాంకులు క్లీనింగ్ చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమభావన సంగంసభ్యులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందిన పాఠశాల సిబ్బందికి సన్మానం

నేరేడుచర్ల జూలై 3 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల లోనిమండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సబార్డినేట్ గా 16 సంవత్సరాలు విశిష్ట సేవలు అందించి పదవి విరమణ పొందిన లక్కుమల ఫాతిమా ను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధులు మాట్లాడుతూ పాఠశాలలో సుదీర్ఘకాలం 16 సంవత్సరాలు అందరి మన్ననలు పొందుతూ విద్యార్థులపట్ల ఆదరాభిమానాలు కనబరుస్తూ విశిష్ట సేవలందించిన లక్కుమల ఫాతిమా అభినందనీయరాలు అన్నారు, అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు శాలువాలతో పూలమాలలతో జ్ఞాపకలతో ఘనంగా సన్మానించారు, ఈకార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులుఅన్నపూర్ణవిజయ,అనసూర్య,శౌరి ,నరసింహారావు ,వెంకటేశ్వరరావు ,రషీద్ ఖాన్, రామమూర్తి , పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో జునోసిస్ డే

*రాజాపేట, జూలై 3 ప్రభాతవార్త*



ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా గురువారం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మొదట "ప్రపంచ జూనోసిస్ దినోత్సవం "సందర్భంగా విద్యార్థులు, , ఉపాధ్యాయులు అందరూ కలిసి ప్రపంచ జూనోసిస్ దినోత్సవ సామూహిక ప్రతిజ్ఞ చేశారు. జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులు రేబిస్, ఆంత్రాక్స్, బర్డ్ ఫ్లూ, లెప్టోస్పైరోసిస్ మొదలైన వ్యాధుల గురించి స్కూల్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి అవగాహన కల్పించారు. రేబిస్ వ్యాధి కుక్క కాటు వలన వస్తుందని, వ్యాప్తి,రేబిస్ వ్యాధి యొక్క లక్షణాలు మనుషులలో, జంతువులలో ఏ విధంగా ఉంటాయనే విషయాన్ని వివరించారు. రేబిస్ వ్యాధి తో బాధపడుతున్న కుక్క కరిచినప్పుడు వెంటనే కరిచిన చోట నీళ్లతో శుభ్రంగా డెటాల్ తో గాని,లైఫ్ బాయ్ లిక్విడ్ గాని వేసి 15 నుంచి 20 నిమిషాలు గాయాన్ని కడిగినచో రేబిస్ యొక్క వ్యాధికారక వైరస్ చాలా వరకు చనిపోతుందన్నారు, సాధ్యమైనంత తొందరలో ప్రాథమిక ప్రాథమిక వైద్యశాలను సంప్రదించి డాక్టర్ సలహా మేరకు రేబిస్ వ్యాధి రాకుండా యాంటీ రేబిస్ టీకాలు, ఇమ్యునో గ్లోబెలూన్స్ వైద్యాధికారి సమక్షంలో ఆయన సూచనల మేరకు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు,రేబిస్ వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ చంద్రారెడ్డి వివరించారు . పెంపుడు కుక్కలకు, పిల్లు లకు సకాలంలో రేబిస్ నిరోధక టీకాలు ఇప్పించి రేబిస్ వ్యాధి నుంచి సమాజాన్ని, జంతువులను రక్షి ంచుకోవచ్చని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ ఎం. చంద్రారెడ్డి తెలిపారు.ఈ అవగాహన సదస్సులో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వేణు ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

*రాజాపేట జూలై 3 ప్రభాతవార్త*



రాజాపేట గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర గురువారంనమిల కేదారి గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ వినాయక ఫౌండేషన్ వారిచే ఉచితముగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, గోల్లేన స్వామి, పోట్టబత్తిని వెంకటేష్,పోట్టబత్తిని భద్రయ్య, పేదోళ్ల ప్రభాకర్, సగ్గు లక్ష ్మణ్, శ్రీరాములు ప్రశాంత్, పుంటికూర మహేష్,అవినాష్,భరత్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సేవలు అందించిన డాక్టర్లను నమిల కేదారి గౌడ్ శాలువలతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. వైద్య సేవలతో పాటు రోగులకు అవసరమైన సలహాలు,సూచనలు అందజేసి ఉచితంగా మందుల పంపిణీ చేశారు.

## 5న యాదగిరిగుట్టలో బిఆర్ఎస్ సమావేశం



*రాజాపేట, జులై 3 ప్రభాతవార్త*

ఈనెల 5వ, తేదీన యాదగిరిగుట్టలో ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమావేశం జరగనుందని అధిక సంఖ్యలో రాజపేట మండలం నుండి కార్యకర్తలు, నాయకులు, ప్రతినిధులు తరలిరావాలని మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ కోరారు. గురువారం రాజపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 5వ, తేదీ ఉదయం 5: 30 గంటలకు మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు లక్షీ ్మనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా గిరి ప్రదర్శన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం స్వామివారి దర్శనం తదుపరి లక్షీ ్మనరసింహ గార్డెన్ లో ఆలేరు నియోజకవర్గం కార్యకర్తల సమావేశం జరుగుతుందని రాజాపేట మండలం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు రావాలని కోరారు. ఈ సమావేశం స్థానిక సంస్థల ఎన్నికలకు సందర్భంగా పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, జలసాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, ఎడ్ల రామచంద్రారెడ్డి, చింతల దాసు, బంగారు రెడ్డి, మాజీ ఎంపీపీ బాలమణి యాదగిరి గౌడ్, ఇప్ప వెంకన్న, వైకుంఠం, మొలుగు సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలి



*తుర్కపల్లి, జూలై 3 ప్రభాతవార్త*

నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నేడు నిర్వహించే బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఈ సభకు ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున నాయకులు హాజరు కావాలని కోరారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నిదానంతో బావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్న తరుణంలో నేడు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని, రాబోవు స్థానిక సంస్థల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు

## విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి



*తుర్కపల్లి, జూలై 3 ప్రభాతవార్త*

ఈనెల 5న యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5 వ తేదీన శ్రీ లక్షీ ్మనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామివారి గిరి ప్రదక్షణలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి గిరి ప్రదక్షణలో పాల్గొంటారని అన్నారు. అనంతరం నిర్వహిస్తున్న నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ఆలేరు నియోజకవర్గంలోని నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు.,ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్,,భాస్కర్ నాయక్,, పుట్ట సాయి,,బిచ్చి నాయక్,,వంకరి రమేష్,,యాదగిరి,,నర్సింలు పాల్గొన్నారు.


## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

*రాజాపేట, జూలై 3 ప్రభాతవార్త*



రాజాపేట మండలం కాల్వపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులందరికీ జన్నపల్లి మధుసూదన్ రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన భార్య సబిత, కుమారులు ప్రవీణ్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి,కుటుంబ సభ్యులు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి ఉపాధ్యాయురాలు హారిత ల విన్నపం మేరకు త్వరలో బెంచీలను కూడా పాఠశాలకు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. జన్నపల్లి మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# యాదగిరి గుట్ట వార్త



## శ్రీ స్వామివారి సేవలో చీఫ్ విప్ పట్నం

*యాదగిరిగుట్ట, జూలై 3 ప్రభాతవార్త*



యాదాద్రి శ్రీ లక్షీ ్మనరసింహ స్వామి వారిని బుధవారం సాయంత్రం చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన ఆలయంలో స్వామి అమ్మవార్లు దర్శనమనంతరం వేద ఆశీర్వచనం మంటపంలో అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. శ్రీ స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు.




## సన్నాక సమావేశం విజయవంతం చేయాలి

*ఆలేరు జులై 3 ప్రభాతవార్త*

యాదగిరిగుట్టలో ఈనెల ఐదవ తేదీన మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే బి ఆర్ఎస్ నియోజకవర్గ సన్నాక సమావేశం విజయవంతం చేయాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శంకరయ్య లు అన్నారు . గురువారం ఆలేరు పట్టణంలో రహదారి బంగ్లాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉదయం 5 గంటలకు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు యాదగిరిగుట్టలో గిరి ప్రదర్శనలో పాల్గొని అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర రామకృష్ణారెడ్డి, హాజరవుతున్నారని ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రటరీ కుండే సంపత్ , మోరిగాడి వెంకటేష్ , పాసికంటి శ్రీనివాస్, బేతి రాములు, జల్లి నరసింహులు, రాయపురం నరసింహులు, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ, దొంతుల ఎలేష్, జింకల భరత్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి సేవలో జాతీయ బీసీ



## సంక్షేమ సంఘం కన్వీనర్

*యాదగిరిగుట్ట జూలై 3 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్షీ ్మనరసింహస్వామివారిని గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ కుటుంబ సభ్యులతో విచ్చేసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన ఆలయంలో శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం గోత్రనామార్చన పూజలు, సువర్ణ పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద ఆశీర్వచనమండపంలో

# ప్లాస్టిక్ కు గుడ్‌బై చెబుదాం

సూర్యాపేట జూలై 03 ప్రభాత వార్త:
అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు...సూర్యాపేట:పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయంగా వస్త్ర సంచులను వినియోగించాలని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హన్మంతరెడ్డి సూచించారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ 100 రోజుల కార్యచరణలో భాగంగా తాళ్లగడ్డ 29వ వార్డులో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ భయంకరమైన వాతావరణ ముప్పుగా మారిందని, ప్రతి ఒక్కరూ ఆపై జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ హనుమంత్‌రెడ్డి స్థానికులకు క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న గ్రీన్ క్లబ్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ముప్పారపు



నరేందర్, బెర్రస్ గార్డెన్ అసోసియేషన్ నిర్వాహకులు నల్లపాటి మమత శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించారు.సూర్యాపేట పట్టణ ప్రజలందరూ ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఈ సత్యారావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, మాజీ కౌన్సిలర్ ఆనంతుల యాదగిరి, గ్రీన్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు మిరియాల వెంకటేశ్వర్లు, జవాన్ వేణు, ఆర్పీలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




# వర్షాకాలంలో విద్యుత్ వినియోగంలో రైతులు జాగ్రత్తగా ఉండాలి

.సూర్యాపేట జూలై 03 ప్రభాతవార్త :
రైతులు విద్యుత్ ప్రమాదాల నుండి జాగ్రత్తగా ఉండాలి అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వర్షాకాలం సమయంలో కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద వాతావరణం, పరిసరాలు పదునుగా ఉండి రైతులు ప్రమాదాలబారిన పడి మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయి కావున



రైతులు కరెంట్ తీగలు, స్తంభాలతో అప్రమత్తంగా ఉండాలి అని కోరారు. వ్యవసాయ సంబంధ విద్యుత్ తీగలు తెగడం లాంటి ఏవైనా సమస్యలు వస్తె రైతులు సొంతగా చేసుకోవద్దు సంబంధిత అధికారులను ఆశ్రయించాలి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫోన్ చేసి ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సేవలు ఉపయోగించుకోవాలి. అత్యవసర సమయంలో పోలీసు సేవలకు డయల్ 100 కు ఫోన్ చేయవచ్చు

# జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా ఇరుగు వెంకన్న ఎన్నిక

.నూతనకల్.. జూలై 03 ప్రభాత వార్త..
మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన ఇరుగు వెంకన్న తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా ఎన్నికయ్యారు.గురువారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్ కుమార్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి నకిరేకంటి చిరంజీవి నియామక పత్రాన్ని వెంకన్నకు అందజేశారు.ఈ సందర్భంగా ఎన్నికైన ఇరుగు వెంకన్న మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులు నకిరేకంటి కిరణ్ కుమార్,పేరాల యాదగిరి,నకిరేకంటి చిరంజీవి, జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి లకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం



నాయకులు పాముల కృష్ణయ్య,మల్లెపాక లింగయ్య, బోయల వెంకటమ్మ,సూరారపు శ్రీను,బానోత్ శాంతి,నెమ్మది రమణ,కొణిదల లింగమ్మ, రామలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సేయింట్ థామస్ హతసాక్షి డే

సూర్యాపేట జూలై 3 ప్రభాతవార్త:
పట్టణ కేంద్రం స్థానిక 5వ వార్డు నందు తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు, బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ తన నివాసంలో ఘనంగా ఈరోజు సేయింట్ థామస్ హతసాక్షి దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు భారతీయ క్రైస్తవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



పరంగిమలై భారతదేశంలోని తమిళనాడులోని చెన్నైలోని ఒక చిన్న కొండ, గిండికి సమీపంలో మరియు చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయానికి చాలా సమీపంలో ఉందని. భారతదేశంలోని పురాతన సిరియన్ క్రిస్టియన్ కమ్యూనిటీ వారి చర్చి యొక్క మూలాన్ని సెయింట్ థామస్ ది అపోస్టల్ గా గుర్తించారని.సేయింట్ థామస్ 20 సంవత్సరాలు సువార్త ను ప్రకటించి క్రీ.శ 72లో మైలాపూర్ లో హతసాక్షి గా హత్యకు గురయ్యారని ఆయన మరణించిన దినం ప్రతి యేటా జూలై 3న పండుగగా జరుపుకుంటరని అన్నారు.భారత దేశానికి సువార్త ఇంగ్లీష్ వారి ద్వారా రాలేదని, ఇజ్రాయెల్ నుండి వచ్చిందని గుర్తు చేస్తూ అది మాత్రమే కాకా వస్కోడీ గామా అమెరికా నుండి సముద్ర మార్గాన్ని మన దేశానికి కనిపెట్టకముందే భారతదేశం లో క్రైస్తవులు వున్నారని, ఇంకా బైబిల్ లోని పాత నిబంధనలోని పరో కాలం నానీ సమాజ మందిరం చిన గోగు కేరళ లోని కొచ్చి లో ఉందని అన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుల దీక్షను విజయవంతం చేయాలి

తుంగతుర్తి . జూలై 3. ప్రభాతవార్త.
తెలంగాణ అమరవీరుల స్తూపం (గన్ పార్క్ ) వద్ద మలి దశ తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూలై 5న శనివారం ఉదయం 10 గంటలకు మలిదశ తెలంగాణ ఉద్యమకారుల దీక్ష ప్రారంభం అవుతుందని మల్లి దశ తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు ఉప్పుల నాగ మల్లున్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన



విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు విద్యావంతులు మేధావులు నిరుద్యోగులు విద్యార్థులు తెలంగాణ సానుభూతిపారుల నుండి మద్దతు కోరుతున్నాము,నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులను విస్మరిస్తూనే ఉన్నాయని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు హామీలిచ్చి మేనిఫెస్టోలో పెట్టి గద్దెనెక్కి కాలయాపన చేస్తుందని అనా ్నరు.ఉద ్యమకారులను గుర్తించేంత వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో మాపోరాటాలు ఉంటాయని అన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

.నాగారం జూలై 3 ప్రభాత వార్త



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ నాగరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ష కాలంలో వర్షాలు పడడం వలన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉన్న నీటిలో దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని అన్నారు.ముఖ్యంగా వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా వంటి వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎపిడమలజిస్ట్ డాక్టర్ సతీష్ గౌడ్ సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, ప్రిన్సిపాల్ చంద్రబాబు నాయుడు, డాక్టర్ శ్రావణ్ కుమార్, సూపర్ వైజర్ రామచంద్ర, లక్ష్మీ మ బాయి,సుమ,ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# తుంగతుర్తి ఎస్సీ కాలనీలో మంచినీళ్లు రాక నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

తుంగతుర్తి. జూలై 3.ప్రభాతవార్త.
కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గత పది రోజుల నుండి మంచి నీళ్ల రాక ఇబ్బందులు పడుతున్నారని కాలనీ మహిళలు గురువారం ఖాళీ బిందెలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గత పది రోజులుగా నీళ్ల రాకపోవడంతో వ్యవసాయ బావుల బోరుదగ్గర నుండిఆటోలు ,టాటా ఏసీ లలో నీళ్లు తెచ్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలల నుండి ఇదే సమస్య ఉన్న అధికారులు శాశ్వత పరిష్కారం చేయడం లేదని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదని మరియు బోర్ కాలిపోయిందని ఇలా సాకులు చెపుతూ కాలం గడుపుతున్నారని ఆవేద న వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొంకురి వీర సోవమ్మ , బొంకురి సునీత, బొంకురి వెంకటమ్మ, ఆకారం ముత్తమ్మ , తడకమల్ల నరసమ్మ, బాలమ్మ, వెంకటమ్మ, బేబీ , వనిత మధు, సురేష్, మనోహర్, సన్నీ, గోపి ,ప్రభు, బన్నీ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

తిరుమలగిరి జూలై 3 ప్రభాతవార్త.
తిరుమలగిరి మండలంలోని పాలిటెక్నిక్ కాలేజ్ మ రియు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మరియు ఆదేవిధంగా సీఎం సభ స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పి రాంబాబు గురువారం నాడు సభ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.ఆర్ ప్రసాద్ ఆర్. ఐ లు ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# ముస్సిపల్ కమీషనర్ వెంట్రాంరెడ్డిని సత్కరించిన సిపిఐ నాయకులు

*చౌటుప్పల్, జూలై 3 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గుత్తా వెంకట్రాంరెడ్డిని గురువారం సిపిఐ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో నెలకొన్న పలు ప్రధాన సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని కమీషనర్ వారికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి,



మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, నాయకులు పిల్లి శంకర్, ఉడత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కొందూరి వెంకటేష్, టంగుటూరి రాములు, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్ యాదవ్, బోయ మంకులు తదితరులున్నారు.

# సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, జూలై 3 ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరు సాగిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డిలు అన్నారు. సిపిఐ మండల 7వ మహాసభలను జయప్రదం చేయాలని రూపొందించిన కరపత్రాలను గురువారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 13న సిపిఐ మండల మమాసబలను నిర్వహించడం జరుగుతుందని, మహాసభలకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు, నాయకలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ ప్రజా పోరాటాలే ఊపిరిగా ప్రజల పక్షాన ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. అర్హులైన పేదలకు



ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలను అందించేంత వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్దె శ్రీనివాస్, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, పిల్లి శంకర్, రామలింగం, కొందూరి వెంకటేష్, రాములు, నర్సింహా, సుధాకర్, మంకులు తదితరులున్నారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి :

*చౌటుప్పల్, జూలై 3 ప్రభాతవార్త*

మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 9న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా కోరారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని కార్మికులతో కలిసి ఆయన సార్వత్రిక సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి కార్మికులు పోరాటాలను నిర్వమించి సాధించుకున్న హక్కులను హరించి వేసేలా మోడీ ప్రభుత్వం కుట్ర పండిందన్నారు. సార్వత్రిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు భాగస్వాములు అయ్యాయని, కార్మికులు సంఘటితంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో బత్తుల దాసు, కలకుంట్ల శివకుమార్, గుణమోని రాములు, నెలికంటి నర్సింహా, పస్తం ఎల్లప్ప, దశరథ, రంగారెడ్డి, చెరుకు అశోక్, లక్ష్మీ, బి.దుర్గమ్మ, ఎండి.అనీఫ్, ఉప్పు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో మట్టిని పోయించిన బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 3 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లే దారిలో బ్రిడ్జీ వద్ద వరదలకు మట్టి పూర్తిగా కొట్టుకపోయింది. ఈ విషయాన్ని బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ దృష్టికి ఆ ప్రాంత రైతులు, కూలీలు తీసుకెళ్లాగా వెంటనే స్పందించి సొంత నిధులతో తిరిగి మట్టి పోయించి బ్రిడ్జీని సరిచేయించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత మూడు సం.రాల క్రితం ఈ ప్రాంత రైతుల, కూలీలు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లలేక ఇబ్బందులకు గురౌతున్న విషయాన్ని గుర్తించి తన సొంత నిధులతో బ్రిడ్జీ నిర్మాణం చేపట్టామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి కోతకు గురై రాకపోకలు సాగించలేకపోయారని,ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకరాగా వెంటనే మట్టి పోయించి చదును చేయించామన్నారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుర్వి రవి, గుండు రవి, గుండు మల్లేశం, సుర్వి కృష్ణ, కిష్టయ్య, అంతటి జంగయ్య, గోదుమగడ్డ మల్లారెడ్డి, ఏర్పుల రాములు, సుర్వి జంగయ్య, పరమేష్, నగేష్, నరేష్, జంగయ్య, రైతులు తదితరులున్నారు.

# బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*అడ్డగూడూరు, జులై 3 ప్రభాతవార్త:*



అడ్డగూడూరు మండల బీఆర్ఎస్ యువజన విభాగ అధ్యక్షులు లింగాల అశోక్ తండ్రి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో.. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గురువారము ఆజీంపేట గ్రామంలో అశోక్ గౌడ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. మొదటగా మానాయికుంట గ్రామంలో యాదవ కులస్తుల ఆహ్వానం మేరకు గంగదేవమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్లు చిప్పలపల్లి మహేంద్రనాథ్, తీపిరెడ్డి మెగారెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, మాజీ ఎంపీటీసీలు వెంకటయ్య, ఎలంధర్, నాయకులు పాశం విష్ణువర్ధన్ రావు, పూలపల్లి జనార్దన్ రెడ్డి, కడారి సైదులు, చిత్తలూరి నరేష్ గౌడ్, మందుల కిరణ్ ,బాలెంల అరవింద, పెంపాల నర్సిరెడ్డి, గజ్జలి రవి, కొమ్మనబోయిన మహేష్, కడారి లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ వార్త



# ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి

## మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి


*చౌటుప్పల్, జూలై 3 ప్రభాతవార్త*




ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్లాస్టిక్ వాడకాన్ని రోజు రోజుకు తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గితే పర్యావరణం పరిరక్షించుకోవచ్చన్నారు. విద్యార్థులు తల్లి తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ టి.రఘుపతి, సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ హనుమాన్ ప్రసాద్, రేణుకుమార్, ట్రినిటీ పాఠశాల డైరెక్టర్ కెవిబి.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, మున్సిపల్ సిబ్బంది, టిఎంసి కవిత, విబికెలు, పారిశుద్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జవహార్ బాల్ మంచ్ తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గాపెద్దగోని రమేష్‌గౌడ్

*చౌటుప్పల్, జూలై 3 ప్రభాతవార్త*



జవహార్ బాల్ మంచ్ తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా పెద్దగోని రమేష్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజవకర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన రమేష్‌గౌడ్‌ను నియమిస్తూ జాతీయ కో-ఆర్డినేటర్ సామ్యూల్ జార్జ్ కలయిరసారి నియామక పత్రాన్ని జారీ చేశారు. రమేష్‌గౌడ్ విద్యార్థి దశలోనే ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందించిన సేవలను పరిగణలోకి తీసుకుని అధినాయకత్వం ఈ మేరకు నియమించింది. ఈ నియామకానికి సహకరించిన ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి.వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్, సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీ సామల కిరణ్‌కుమార్‌రెడ్డి, స్పోర్ట్స్ కార్పోరేషన్ ఛైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి, జవహార్ బాల్ మంచ్ రాష్ట్ర ఛైర్మన్ మామిడి రిషికేష్‌రెడ్డి, మునుగోడు కాంగ్రెస్ సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజులకు రమేష్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై కమీషనర్‌కు పిర్యాదు

*చౌటుప్పల్, జూలై 3 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలో నాలాలు అన్యాక్రాంతమౌతున్నాయని, తక్షణం మున్సిపల్, సంబంధిత జిల్లా అధికారులు స్పందిచి అన్యాక్రాంతలాను అరికట్టాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. వలిగొండ రోడ్డులో కల్వర్టు వద్ద నాలా స్థలాన్ని గురువారం బిజెపి ప్రతినిధులు సందర్శించి పరిశీలించారు. గతంలో నిర్మాణాలు చేపడితే జిల్లా కలెక్టర్ స్పందించి కూల్చివేశారని, తిరిగి అదే ప్రదేశంలో అక్రమ నిర్మాణాలను చేపట్టడం శోచనీయమన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూరు(ఎం), జూలై 3 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త గట్టు అశోక్ గత కొన్ని రోజుల క్రితం లారీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కుడి కాలును కోల్పోవడం జరిగింది. ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వారి పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ రూ.5000 వేల రూపాయలు,50 కేజీల బియ్యంను గురువారం అందజేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాస కవితా ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు కోరె భిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షులు కోరె వెంకన్న, సాయి



సేవా సమితి అధ్యక్షురాలు బిసు ధనలక్ష్మి ్మ, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అజీమ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, నాయకులు నాతి రాజు,రంగ సత్యనారాయణ, పంజాల కృష్ణమూర్తి, విద్యార్థి విభాగం అధ్యక్షులు గడ్డం సతీష్, గట్టు శంకర్, మాద సత్తయ్య గౌడ్, బండ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు పురుషులతో సమానంగా కూలి డబ్బులు ఇవ్వాలి

. సూర్యాపేట టౌన్, జూలై 03, ప్రభాతవార్త: పురుషులతో సమానంగా మహిళలకు కూలి డబ్బులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ జంపాల స్వరాజ్యం అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో అడ్డ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగంలో పనులు దొరకక పోవడంతో అనేకమంది సూర్యాపేటకు వచ్చి అడ్డ మీద కూలీలుగా జీవిస్తున్నారని అన్నారు. సుతారి పనులకు వెళుతున్న మహిళలకు కూలి ఇచ్చే దగ్గర పురుషులతో సమానంగా ఇవ్వకుండా కేవలం 600 రూపాయలు మాత్రమే కూలి ఇస్తూ శ్రమ దోపిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పురుషులకురూ. 800 వందల నుండిరూ. 900 వరకు ఇస్తున్నారని పురుషులతో సమానంగా పనిచేస్తున్న మహిళ కూలీలకు కూలి తక్కువగా ఇవ్వడంలో అర్థం లేదన్నారు. మహిళ



కూలీలకు పని ప్రదేశంలో లైంగిక వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కూలీలు పద్మ, రాణి, ఎల్లమ్మ, కౌసల్య, రాములమ్మ, జ్యోతి, వెంకటమ్మ పాల్గొన్నారు.

## సంఘ విద్రోహశక్తులు గ్రామాల్లోకి వస్తే పోలీసులకు సమాచారాం అందించాలి

### :డిసిపి అక్షాంష్ యాదవ్

చౌటుప్పల్, జూలై 3 ప్రభాతవార్త సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని భువనగిరి జోన్ డిసిపి అక్షాంష్ యాదవ్ అన్నారు. రాచకొండ సిపి సుదీర్‌బాబు ఆదేశాల మేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లిలో గురువారం రాత్రి కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పోలీసుల బృందాలు కలియ తిరుగుతూ సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో సరైన పత్రాలు లేని ఆటో-1, కార్లు, 60 మోటార్ సైకిల్స్, ఒక కారు, ఆటోలను స్వాదీనం చేసుకున్నారు. అక్రంగా నిల్వ చేసిన 20 బీర్లు, 180 ఎంఎల్ సీసాలు 78, రాయల్ స్టాగ్ 375 ఎంఎల్ బాటిల్స్ 2లను స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల్లో ఉన్న భయాందోళనను తొలగించి ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు కమ్యూనిటి కాంటాక్ట్ ప్రొగ్రాం(కార్డన్ సర్చ్)ను నిర్వహించడం జరుగుతుందన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను నడపడం



నేరమన్నారు. గ్రామాల్లో అక్రంగా బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. సంఘ విద్రోహ శక్తులు గ్రామాల్లోకి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ, చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, డివిజన్‌లోని సిఐలు మన్మదకుమార్, రాములు, ఎస్ఐలు యాదగిరి, నర్సిరెడ్డి, యుగేందర్, జగన్, మల్లయ్య పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుల దీక్షను విజయవంతం చేయాలి



తుంగతుర్తి . జులై 3. ప్రభాతవార్త. తెలంగాణ అమరవీరుల స్తూపం (గన్ పార్క్ ) వద్ద మలి దశ తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూలై 5న శనివారం ఉదయం 10 గంటలకు మలిదశ తెలంగాణ ఉద్యమకారుల దీక్ష ప్రారంభం అవుతుందని మల్లీ దశ తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు ఉప్పుల నాగ మల్లుఅన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు విద్యావంతులు మేధావులు నిరుద్యోగులు విద్యార్థులు తెలంగాణ సానుభూతిపారుల నుండి మద్దతు కోరుతున్నాము,నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులను విస్మరిస్తూనే ఉన్నాయని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు హామీలిచ్చి మేనిఫెస్టోలో పెట్టి గద్దెనెక్కి కాలయాపన చేస్తుందని అనా న్నరు.ఉద ్యమకారులను గుర్తించేంత వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో మాపోరాటాలు ఉంటాయని అన్నారు.

## ప్రజలంతా శాంతియుతంగా కలిసి మెలిసి ఉండాలి

మేళ్లచెరువు జూలై 3 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ప్రజా భరోసా కార్యక్రమాలలో ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా శాంతియుతంగా, మంచి ప్రవర్తనతో కలిసి మెలిసి జీవించాలని కోరారు. క్షణికావేశంతో, స్వార్థంతో, అత్యాశతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని, నేరాలకు పాల్పడవద్దని అన్నారు. మహిళలను గౌరవించాలని, చట్టాలు బలోపేతంగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు మంచి ప్రవర్తన కలిగి ఉండాల ని అన్నారు. సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలు, చట్టాల అమలు, జైలుశిక్షలు, న్యాయస్థానముల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు,పోలీస్‌శాఖ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రక్త దానం చేసిన అపదద్బాంధవ్ ఫౌండర్ పంజాల శశి కుమార్

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 3 ఆపద అనగానే కర్తదానం చేయడానికి ముందుకు వస్తారు ఆపద్బాంధవ ఫౌండేషన్ సభ్యులు.ఈ క్రమంలోనేమిర్యాలగూడ పట్టణానికి చెందిన ఆకాష్ అనే వ్యక్తి కి తెల్ల రక్త కణాలు 10 వేలకు పడిపోయి చాలా ఎమర్జెన్సీ ఉన్న సమయంలో ఎక్కడ ప్రయత్నించినా కానీ డోనర్స్ రెస్పాండ్ కాకపోవడంతో విషయం తెలుసుకున్న అపద్బాంధవ్ ఫౌండేషన్ ఫౌండర్ పంజాల శశి కుమార్ వెళ్లి రక్త దానం చేసారు,ఆయన దాతృత్వానికి రోగి తరుపున వాళ్ళు కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ సందర్భంగా శశి కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు మరియు 45 కిలోల బరువు నిండిన ప్రతి ఒక్కరు రక్త దానం చేయవచ్చు అని చెప్పారు.రక్త కొరత చాలా ఎక్కువగా ఉందని, ప్రతి ఒక్కరూ స్వాచ్ఛందంగా ముందుకు రావాలి అని ఆయన కోరారు.



## క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 3



క్రమశిక్షణతోనే ముందు భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని అన్నారు మండలంలోని తొండల్‌వాయి ్ర్,చిన్నపాక సుధాకర్‌లు.గురువారం తమ గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తొండల్ వాయి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పిల్లలు కూడా క్రమశిక్షణలో ఉంటూ మంచి విద్యను అభ్యసించాలని కోరుకుంటూ వారికి యునిఫార్మ్ పూర్తిగా ఉంటేనే క్రమశిక్షణగా ఉండవచ్చనే ఆలోచనతో పిల్లలకు స్కూల్ బెల్టులు, టైలు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే

అడ్డగూడూరు, జూలై 03 ప్రభాత వార్త: మండల పరిధిలోని డి.రేపాక గ్రామానికి చెందిన చిప్పలపెల్లి ముత్తయ్య మరణించిన విషయం తెలుసున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గురువారం ముత్తయ్య దశదినకర్మ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. మాజీ ఎమ్మెల్యే కిషోర్ పంపించిన ఆర్థిక సమయాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కంచర్ల చలపతి రెడ్డి, సూరారం బిక్షం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు, నాయకులు పూలపల్లి జనార్ధన్ రెడ్డి, వేంపల్ల నర్సిరెడ్డి,చిప్పలపల్లి అంజయ్య, చిప్పలపల్లి సైదులు, చిప్పలపల్లి నరేందర్, మందుల కిరణ్, చిప్పలపల్లి భగవంతం, చిప్పలపల్లి నర్సింహా, కడెం బాలకృష్ణ, చిప్పలపల్లి పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.



# ఈ పాస్ యంత్రం ద్వారానే ఎరువుల విక్రయాలు జరపాలి

మాడుగులపల్లి, జూలై 03ప్రభాత వార్త

ఎరువుల దుకాణాల వ్యాపారులు ప్రభుత్వ నియమ,నిబంధనలు పాటించాలని, జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ తెలిపారు.మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను గురువారం నాడు ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువులను కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకొని రావాలని, డీలర్లు ఈపాస్ యంత్రం ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆయన సూచించారు. ఎరువులను ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరకు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలంటాయని ఆయన హెచ్చరించారు. మండలంలో సరిపడినంత యూరియా నిల్వలు ఉన్నాయని,రైతులు యూరియాను ఎక్కువ మొత్తంలో కాకుండా, అవసరానికి తగినట్టు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని,ఎవరైనా డీలర్లు నాసిరకం విత్తనాలు అందిస్తే వారిపై చట్టపరమైన చర్యలుంటాయని సూచించారు.రైతులు



విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం శివరాం, డీలర్లు,రైతులు పాల్గొన్నారు.

# వారం లోపు రబీ సీజన్ సిఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**

నల్లగొండ, ప్రభాతవార్త



, జూలై 3: రబీ 2023 24 కు సంబంధించి మిగిలిపోయిన కష్టం మిల్లింగ్ రైస్(సి ఎం ఆర్) లక్ష్యాన్ని వారంలోపు పూర్తిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా రైస్ మిల్లర్లతో కోరారు. గురువారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సి ఎం ఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 24 రబీ సీఎంఆర్ కు సంభందించి ఇంకా 73 ఏ సి కే లు చెల్లించాల్సి ఉందని,



అందువల్ల రైస్ మిల్లర్లు వారం రోజుల్లో చెల్లించడంతోపాటు, 2024 25 రబి కి సంబంధించిన సిఎంఆర్ ను సైతం వేగవంతం చేయాలని ఆయన కోరారు. సీఎం ఆర్ చెల్లింపులో నిరక్ష ్యం చేయవద్దని, జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తే ఇబ్బంది ఉండదని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు మిల్లర్లు సి ఎం ఆర్ చెల్లించాలని కోరారు. పౌరసరఫరాల విభాగం డిప్యూటీ తహసీల్దార్లు ప్రతిరోజు పర్యవేక్షి ంచాలని చెప్పారు. జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ , రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష , కార్యదర్శులు నారాయణ, శ్రీనివాస్, రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

# వన మహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి

**.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**

..సూర్యాపేట జూలై 03 ప్రభాతవార్త:

కలెక్టరేట్ సమావేశ మందిరంలో వనమహోత్స వం,ఎన్ఆర్ఈజీఎస్ పనులు, రీఛార్జ్ స్ట్రక్చర్స్ ,స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షన్, శానిటేషన్, పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.వనమహోత్స వంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన 59.884 వేలు లక్ష్యాలను 18 శాఖలు సమన్వయంతో పనిచేసి ఇచ్చిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా డి ఆర్ డి ఓ కు 28,870 వేలు, మున్సిపల్ శాఖకు15,532 వేలు, అటవీ శాఖకు 4,320వేలు, వ్యవసాయ శాఖకు 3,831వేలు, ఇరిగేషన్, సిఎడి శాఖలకు 2,578 వెలు కిరా కేటాయించడమైనదని వీటికి స్థలాల ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు ఉపాధి హామీ పథకం కింద ఎస్టిమేట్ జనరేట్ చేసి డి ఆర్ డి ఓ మొక్కలను పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గుర్తించిన ప్రాంతాలలో ఫిట్టింగ్ ప్లాంటేషన్ చేసి టీజీఎఫ్ ఎంఎస్ సైట్లో అప్లోడ్ చేయాలన్నారు ఎంపీడీవోలు హరితవనాలు అటవీ ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు, మండలాలలో మూడు విఐపి స్థలాలను సిద్ధం చేసుకుని ఉండాలని తెలిపారు. అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో స్థలాలు ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు నర్సరీల నుండి మొక్కలను గుర్తించిన ప్రాంతాల లో ఏ ప్రాంతానికి కేటాయించబడినవో మ్యాచింగ్ బ్యాటింగ్ ప్రక్రియ చేయాలని తెలిపారు రెవెన్యూ ప్లాంటేషన్ల మూడు అడుగుల పైన మొక్కలు నాటాలని తెలిపారు పాఠశాలలు మరియు వెల్ఫేర్ హాస్టల్లో మునగ కరివేపాకు ఉసిరి మారేడు వెలగ మొక్కలు నాటాలని



కలెక్టర్ పేర్కొన్నారు ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు పల్లె ప్రకృతి వనాలలో ఉన్న గ్యాస్ లలో మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఎక్సైజ్ శాఖ వారు 94 వేల మొక్కలు లక్ష ్యం కాగా వీటి కొరకు 88 ఎకరాల సొసైటీ భూములను గుర్తించడం జరిగిందని, వీటిలో ఈత తాటి మొక్కలు నాటాలని, అన్ని శాఖల అధికారులు తమకు ఇచ్చిన లక్ష్యాలను సెప్టెంబర్ కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యక్రమం వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ స్వచ్ఛభారత్ గ్రామీణ కార్యక్రమ ప్రగతిపై మండలాల వారిగా సమీక్షి ంచారు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 20 25 కార్యక్రమంలో సంబంధించి ఆదేశాలు జారీ చేశారు. గ్రామలలో రహదారులు పరిశుభ్రత గా ఉంచాలని ,సీజనల్ వ్యాధుల పట్ల చర్యలు తీసు కోవాలన్నారు. .ఈ కార్యక్రమం అనంతరం జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్ తెలంగాణ డి ఈ ఈ టి ప్లాట్ఫారం పరిశ్రమ సహకారం ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగ ఆఫర్లను పొందటంలో సహాయపడుతుంది, డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ద్వారా అభ్యర్థులకు ఉద్యోగాలను సులభతరం చేసింది యువత ఉపాధి అవకాశాలు పొందటంలో సహాయపడుతుందని కావున మండల అధికారులు మండల సమావేశాలలో దీని గురించి తెలపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వీవి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిప్యూటీ సీఈఓ శిరీష, డిపిఓ యాదయ్య ,డిఎల్పిఓ నారాయణరెడ్డి, సంబంధిత శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఉన్మత్త వారాహి పూజలు

సూర్యాపేట టౌన్, జూలై 03, ప్రభాతవార్త



ఆషాడమాసంలో విశేషమైన శ్రీవారాహి నవరాత్రి ఉత్స వములలో బాగంగా శ్రీ సంతోషి మాత దేవాలయం గురువారం 8 వ రోజు ఉన్మత్త వారాహి దేవి గా అమ్మవారు పూజలు అందుకున్నది.ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల్లో విశేషంగా ప్రత్యేకము గా ఎరుపు పుష్పాలతో అర్చనలు నిర్వహించారు. ఉన్మత్త వారాహి దేవి అమ్మవారి విశిష్టత భక్తులకు తెలియజేశారు. పూజల అనంతరం మహిళలు హారతులు ఇస్తూ అమ్మవారికి కీర్తిస్తూ పాటలు పాడారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అద్యక్షులు నూక వెంకటేశ్వం గుప్తా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ , కమిటీ సభ్యులు బజ్జూరి శ్రీనివాసు దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం దేవాలయ క్లర్క్ దులుసోజు జలంధర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎరువులు పురుగుమ్మందుల దుకాణాలపై తనిఖీలు

**వ్యవసాయ అధికారి పురుషోత్తం**



ప్రభాతవార్త కేతేపల్లి జూన్

కేతేపల్లి మండల పరిధిలోని కొండకిందిగూడెం,ఇనుపాముల మరియు కేతేపల్లి గ్రామాలలో ఉన్న ఆదీకృత విత్తనాలు,ఎరువులు,పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం తనిఖీ చేయటం జరిగింది.షాపులలో ఉన్న ఎరువుల నిల్వలను వాటికీ సంబంధించిన రసీదులను పరిశీలించటం జరిగింది.అందరు డీలర్స్ కూడా రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు మరియు పురుగుమందులు అందుబాటులో ఉంచాలనిఆదేశించారు.రైతులకుకావలసినవిత్తనాలు,ఎరువు లు,పు రుగుమందులు ఎం ఆర్ పి ధరకే అమ్మాలని ఆదేశించారు.ముఖ్యంగా ఎరువులకు సంబంధించిన బిల్స్,స్టాక్ రిజిస్టర్స్ తప్పనిసరిగా రోజువారీ అప్డేట్ చేయాలనీ ఆదేశించారు. రైతులకు ఎరువుల ను తప్పనిసరిగా ఈపాస్ ద్వారానే అమ్మాలని ఆదేశించటం జరిగింది. అదే విధంగా ఒకటే రైతుకు అధిక మొత్తంలో కాకుండా అవసరాన్ని బట్టి ఎరువులు అమ్మాలని ఆదేశించారు.ఎరువుల వాస్తవ నిల్వలకు ఈపాస్ మెషిన్ నిల్వలకు ఎలాంటి తేడా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించటం జరిగింది. అదేవిధంగా మండలంలో ప్రస్తుతం వ్యవసాయ అవసరతలకు కావలిసిన యూరియా డి ఏ పి కాంప్లెక్స్ ఎరువులు మండల పరిధిలోని పాక్స్ /అరస్క్/అండమ్స్ ప్రైవేట్ ఎరువుల షాపులలో అందుబాటులో ఉన్నవి కావున రైతుసోదరులు సద్వినియోగం చేసుకోగలరు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

పెద్దవూర జూలై 3 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీ వో ఉమాదేవి, ఎంఈవో తరి రాము అన్నారు. గురువారం ప్రాథమిక పాఠశాల పెద్దవూర యందు విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఎంఈవో అనంతరం మధ్యాహ్నం భోజనంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ్మప్రభ, ఆర్ ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, సిఆర్పి వెంకటయ్య, ఉపాధ్యాయులు చంద్రమోళి, నరేందర్, రాములు, వెంకటరమణ, బ్యుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## .ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి
## ఎస్పీ శరత్‌చంద్రపవార్




*కొండమల్లేపల్లి,3జులై,ప్రభాతవార్త:*
పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు.గురువారం దేవరకొండ డివిజన్ పరిధిలోని కొండమల్లేల్లి పోలీస్ స్టేషన్‌ను బుధవారం అర్ధరాత్రి ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిబ్బంది పనితీరు,స్టేషన్ పరిసరాలు,స్థితిగతులను గురించి ఎస్ఐ రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు.రిసెప్షన్ మేనేజ్‌మెంట్,ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్,లాకప్,యస్‌హెచ్‌ఓ రూం,తదితర ప్రదేశాలను పరిశీలించి రాకార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.బాధితులకు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు.కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాల్లో నేర నియంత్రణలో భాగంగా సిసిటివిల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.సైబర్ క్రైమ్ 100 వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు.దొంగతనాలు జరుగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని,పాత నేరస్తుల కదలికలపై నిఘా పెట్టాలన్నారు.విజిబుల్ పోలీసింగ్,పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండాచర్యలు తీసుకోవాలన్నారు.
అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, జూతం, అక్రమ ఇసుక,పిడిఎస్ రవాణా వంటివాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్ట చర్యలు తీసుకొని నియంత్రించాలని అన్నారు.ప్రతి ఫిర్యాదు దారులతో మర్యాతపూర్వకంగా వ్యవహరించాలని,వారి ఫిర్యాదులకు స్వీకరించి జవాబుదారిగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగేవిదంగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీవెంట కొండమల్లేపల్లి సిఐ నవీన్‌కుమార్,ఎస్ఐ అజ్మీర రమేష్,పోలీస్ స్టేషన్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



*కొండమల్లేపల్లి,3జులై,ప్రభాతవార్త:*
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భారీసంఖ్యలో పాల్గొని కేక్‌కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బాలునాయక్ జన్మదినోత్స వంతోపాటు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి పుట్టినరోజు కావడంతో పార్టీ నాయకులు ఉత్సాహంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఎమ్మెల్మే బాలునాయక్‌కు భగవంతుడు శక్తి సామర్థ్యాలు ప్రసాదించి,ప్రజలకు మరింత సంక్షేమ ఫలాలు అందించాలని,గిరిజన కోటాలో మంత్రి పదవి అవకాశం రావాలి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి,మాజీ జడ్పీటిసి సలహాదారులు పసునూరి యుగందర్‌రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు,పట్టణ అధ్యక్షులు ఎంఎ ఖైసర్‌ఖాన్,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, అబ్బనబోయిన శ్రీనివాస్‌యాదవ్,మధునాయక్,మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్,మాజీ సింగిల్‌విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్‌యాదవ్,కోట్ల జగదీష్‌పటేల్, రమావత్ లాలునాయక్,నరేందర్‌రెడ్డి,విప్పలవల్లి జితేందర్‌యాదవ్,మంగ్యానాయక్,మైనంపాటి అశ్విన్‌రెడ్డి,తుకారం నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి



*కోదాడ, జులై 3, ప్రభాతవార్త:*
ఇంజనీరింగ్ డిగ్రీ, పీజీ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యుఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించి ఆర్డిఓకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి పాల్గొని మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని, విద్యార్థులకు అండదండగా ఉంటామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు గడుస్తున్న విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ గురించి కనీసం మాట్లాడే పరిస్థితి కూడా లేదన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల గురించి చూసి చూడనట్లు వ్యవహరించడం మూలంగా విద్యార్థులు, యువకులు కలిసి టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు. నేడు అదే విధానాలు కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థి, యువకులు కలిసి రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని వారు హెచ్చరించారు. విద్యార్థులకు రావాల్సినటువంటి 7200 కోట్ల రూపాయలను విడుదల చేయకుండా అందాల పోటీలకు 200 కోట్లు ఖర్చు పెట్టడానికి నిధులు ఎక్కడి నుంచి వచ్చాయని వారు ప్రశ్నించారు. వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామల్ల ఉదయ్, పులి రాఖీ, జిల్లా నాయకులు డి వేణు, పిడిఎస్యు డివిజన్ నాయకులు గుండు ఉమేష్, బి యశ్వంత్, నూనె కళ్యాణ్, రాము, విద్యార్థినీ విద్యార్థులు రమ్య, శైలజ, స్పందన, సులోచన, సాహితీ, శ్రీదేవి, తదితర కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

*గరిడేపల్లి జులై 3; ప్రభాతవార్త:*
పాకవీడు మండలంలోని మిగడంపాడు తండా లో సపావత్‌బిచ్చ (45) విద్యుత్ ఘాతంతోమృతి చెందాడు. గ్రామంలో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్న ఇతను ఒక రైతుకు సంబంధించి నటువంటి ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించడానికి వెళ్ల గా ఎడ్జ్ ఫీజు వైరు తెగిపడి ఉండడం వల్ల చూసుకోక పోవడంతో విద్యుత్ ఘాతం జరిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు కలరు. భార్య కస్తూరి ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ సైదులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పరామర్శ



*చండూరు రూరల్,3జులై,ప్రభాతవార్త:*
మండల పరిధిలోని తాస్కానిగూడెం గ్రామానికి చెందిన మునుగోడు నియోజకవర్గ టిడిపి నాయకులు అంజయ్యయాదవ్ సతీమణి సాయమ్మ ఆరోగ్య పరిస్థితిపై చండూరు మాజీ ఎంపిపి తోకల వెంకన్న గురువారం పరామర్శించారు.ఆయన వెంట శ్రీధర్‌బాబు,ఉడతలపల్లి కావలి యాదగిరి,పాలకూర సురేష్‌గౌడ్,నారబత్తుల విశ్వనాథం,వంగూరి కార్తీక్‌యాదవ్ ఉన్నారు.

## బూత్ లెవెల్ అధికారులదే కీలక పాత్ర..




*కోదాడ, జులై 3, ప్రభాతవార్త*
:ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారులదే కీలక పాత్ర ఉంటుందని ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ జాబితాలు, పోలింగ్ కేంద్రాల వసతులు, మార్పులు చేర్పులు తదితర అంశాలను బిఎల్ఓలే అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఆయా గ్రామాల బిఎల్ఓ లతో పలు అంశాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాజిద్ అలీ, డిప్యూటీ తహసిల్దార్ సంధ్యారాణి, పార వీరయ్య, ఆర్పీలు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల కమిటీల ఎన్నిక

*గరిడేపల్లి,జూలై 03 ప్రభాతవార్త*
:పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. మండల కమిటీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇంచార్జి బచ్చల కూరి వెంకటేశ్వర్లు, పల్లెర్ల సుధాకర్ ,జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు సమక్షంలో కమిటీలను నియమించారు. ఎమ్మార్పీఎస్ 78 యేండ్ల స్వతంత్ర భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని సాధించిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని తెలిపారు. ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా మాదిగల వరకే పరిమితం కాకుండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు. దేశవ్యాప్తంగా పీడిత వర్గాలను ఏకం చేద్దాం, అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు నడుద్దామన్నారు. జులై 7న మాదిగల ఆత్మగౌరవ ప్రతీకైన ఎమ్మార్పీఎస్ జెండా ప్రతి గ్రామంలో ఎగరాలని పిలుపునిచ్చారు.విద్యా, ఉద్యోగాల్లో వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలన్నారు.మండల ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ లో అధ్యక్షుడిగా కొత్తపల్లి రవి, ఉపాధ్యక్షులు దూర వినోద్, చిలక సైదా బాబు,చిటికెల రాహుల్,ప్రధాన కార్యదర్శి బి.సతీష్,సహాయ కార్యదర్శులు పోలె శ్రీకాంత్, మంద శేఖర్,కుర్రి బిక్షం,ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి,ఆలంపల్లి శేఖర్,అధికార ప్రతినిధి అభిషేక్,కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ఎంఎస్పి అధ్యక్షుడిగా పోలేపల్లి రాంబాబు,ప్రధాన కార్యదర్శి బుడిగ వెంకన్న, ఎం ఎస్ ఎఫ్ కమిటీ కన్వీనర్ గా పోలే ప్రేమ్ కుమార్,కో కన్వీనర్ రేవూరి నాగార్జున,అధికార ప్రతినిధిగా కొత్తపల్లి పవన్ ను ఎన్నుకున్నారు. ఎంజెఎఫ్ మండల అధ్యక్షుడిగా బరిగెల విజయ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి ,గరిడేపల్లి మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి కోఆర్డినేటర్ సీనియర్ నాయకులు కుర్రి వెంకన్న,జిల్లా ప్రచార కార్యదర్శి మెలుగురి రాజు,మఠంపల్లి మండల ఇంచార్జ్ ఒగ్గు విశాఖ,పాలకీడు మండల ఇంచార్జ్ ఇంజమూరి మల్లయ్య,నేరేడుచర్ల మండల అధ్యక్షులు ఎడవెల్లి అరుణ్, గరిడేపల్లి గ్రామ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పిట్ట వెంకటేష్,రేవూరి సాయి కిరణ్,కుర్రి శివ,పోలే ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెంచాలి : మండల విద్యాశాఖాధికారి

*గరిడేపల్లి, జూలై 3, ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి చత్రు నాయక్ కోరారు. మండలంలోని కల్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన గురువారం పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సృజనాత్మకమైన గుణాత్మకమైన విద్య అందుతుందని, దీనిని తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సహకరించాలని కోరారు. దీనిలో భాగంగా ఆయన విద్యార్థులతో పలు రకాల విషయాలపై చర్చించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో కల్మలచెరువు గ్రామానికి చెందిన గుత్తికొండ కళింగ రెడ్డి ఆర్థిక చేయూత





తో విద్యార్థులకు అవసరమైన టై, బెల్టులు పంపిణీ చేశారు. కళింగ రెడ్డి హుజూర్నగర్ మండలం గోపాలపురం గ్రామంలోని పాఠశాలలో ప్రస్తుతం హెడ్మాస్టర్ గా పనిచేస్తున్నారని ఆయన స్వగ్రామం కల్మలచెరువు కావటంతో సొంత గ్రామాల్లోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహాయం చేయడం పట్ల ఆయన అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు పొగరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యా యులు రవి, జగన్, నాగయ్య, విజయ కుమారి, పుష్పలత, సైదిరెడ్డి, జ్యోతి, సి ఆర్ పి అశోక్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి సైదులు, ఉపాధ్యాయులు రావుల రాంబాబు, సులువ శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ˘ మండల మహా సభను జయప్రదం చేయండి

*తల్లాడ, జులై 03, ప్రభాతవార్త*



ఈ నెల 6వ తేదీన నిర్వహించే తల్లాడ మండల మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్‌కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రమైన తల్లాడలో మండల కార్యదర్శి ఓర్సు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూరు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీ నూతన ఉత్సాహం తోటి ముందుకు సాగుతున్న నేపథ్యంలో గ్రామ గ్రామాన కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ ముందుకు సాగే విధంగా గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు నరసింహారావు, తమ్మారపు వెంకటేశ్వర్లు, రాయప్ప, పఠాన్ మదార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ

*గరిడేపల్లి, జూలై 3, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన ఆస్పత్రికి వెళ్ళిన సమయంలో వైద్యాధికారి అందుబాటులో లేరు. వైద్యాధికారి సెలవులో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. మిగిలిన అధికారులు పి హెచ్ ఎన్, హెల్త్ సూపర్వైజర్ ఇతర సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ లు మాత్రమే ఉండటంతో ఆయన మిగిలిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఫీల్డ్ లో ఉన్న అధికారులకు ఫోన్ చేసి తద్వారా సమాచారాన్ని తెలుసుకున్నారు. ఫీల్డ్ లో ఉన్న పీహెచ్ఎన్, హెల్త్ సూపర్వైజర్ ను ఈరోజు చేసిన కార్యక్రమాల పూర్తి వివరాలను తనకు అందించాలని ఆయన ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో అధికారులు సిబ్బంది కచ్చితంగా విధులు నిర్వహించాలని, సమయపాలన పాటించాలని ఆయన ఆదేశించారు. అనంతరం రికార్డులను, ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. మరో వారం రోజుల్లో మళ్లీ వస్తానని అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో నిరక్ష   ్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## స్వామి మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 3*

మండలంలోని చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన శిగస్వామి గురువారం అకాల మరణం చెందారు. మండల మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య స్థానికులు షేక్ సయ్యద్ తో కలిసి ఆయన మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పలువురు నార్కట్‌పల్లి వాస్తవ్యులు, నాయకులు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించారు.

## ఎంఆర్ఓ ఆఫీస్ కి తాళం వేసిన విద్యార్థులు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 3*

తమ న్యాయమైన డిమాండ్లను తర్చాలని, మంచి చదువుకోసం సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి విసుగుచెందిన విద్యార్థులు గురువరాం మండల తహశిల్లార్ కార్యాలయానికి తాళం వేసి నిరసనను వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన 7500 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నార్కట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్థలం కేటాయించి సొంత భవనం నిర్మించాలని చేసిన నినాదాలతో తహశిల్దార్ కార్యాలయం దద్దరిల్లింది. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, ఎడ్ల మహాలింగం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించి ఆఫీస్‌కు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. వేలాది మంది విద్యార్థులు ర్యాలిగా వచ్చి గేట్లు దూసుకొని ముట్టడించారు. తహశిల్దార్‌కు వినతిపత్రం అందించి మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7500 కోట్లను వెంటనే విడుదల చేయాలని, నార్కట్పల్లి లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్థలం కేటాయించి సొంత భవనం నిర్మించాలని, నార్కట్పల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేయాలని, చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని, కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలని, సంక్షేమ హాస్టల్‌కు సొంత భవనాలు నిర్మించాలని, జీవో నెంబర్ 29ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని, స్కైవర్లు, ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్‌ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కోనడానికి డబ్బులు ఉంటాయి గానీ విద్యార్థులకు స్కాలర్షిప్ల డబ్బులు ఇవ్వడానికి ఉండవా ,మూసిల మురికి తీయడానికి లక్ష50 వేల కోట్లు ఉంటాయి, భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా ,మిషన్ భగీరథ ,మిషన్ కాకతీయలలో లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు ఎందుకంటే వాటి మీద కమిషన్లు వస్తాయి కానీ విద్యార్థుల మీద కమిషన్లు రావు ,100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది ఈ ప్రభుత్వం అని ఆరోపించారు. వైయస్సార్ హయాంలో 2008లో ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి తొక్కిందని, వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలని, ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలని, దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలని,, స్కాలర్షిప్లు 5000 నుంచి 20 వేలకు పెంచాలని, గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకులాలను ఏర్పాటు చేయాలని, కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలని, ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలని, పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేని యెడల ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దహనం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్, ఎడ్ల మహలింగం, కావట్టి సత్యనారాయణ, మల్లేష్ శిరీష, రమాదేవి, వైష్ణవి, సుకుమార్, వారాహి, మనీషా, మానస పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి జన్ ధన్ ఎకౌంట్



*గరిడేపల్లి, జూలై 3, ప్రభాతవార్త :*

ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఎకౌంట్ తీసుకోవాలని రాయిని గూడెం బ్రాంచి బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం గరిడేపల్లి మండల పరిధిలోని రేగుల గడ్డ గ్రామంలో హుజుర్ నగర్ కౌన్సిలర్ పల్లి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో జన సురక్ష ప్రోగ్రాం లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఖాతాలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి , అటల్ పెన్షన్ యోజన లాంటి ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని కోరారు. ఏదైనా ప్రమాదం జరిగితే వీటితో వచ్చే ప్రమాద భీమా తో కుటుంబ సభ్యులకు ఆర్థికంగా అండగా నిలుస్తుందని తెలిపారు. అంతే కాకుండా ఆడ పిల్లల కోసం ప్రత్యేకంగా ప్రధాన మంత్రి సుకన్య సమృద్ధి యోజన పథకం కొరకు కనీసం నెలకు 1000 రూపాయలు చెల్లించినట్లయితే పిల్లల పై చదువులకు, వివాహ ఖర్చులకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సాయిబాబా, ఫీల్డ్ అసిస్టెంట్ నరసయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



*హుజూర్ నగర్ రూరల్ ,జులై 03 , ప్రభాత వార్త*

:మండలంలోని బూరుగడ్డ వెటర్నరీ హాస్పిటల్ లో హుజుర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ శిభిరాన్ని ప్రారంభించి గ్రామంలోని పశువులకు బలవర్ధక మందులు వాటి యజమానులకు అందజేశారు . మార్కెట్ కమిటీ ఆద్వర్యంలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించారు . కార్యక్రమములో ఏరియా వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొదాల వెంకన్న, లచ్చిమల్ల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది రఘుపతి రెడ్డి, ఘని, ప్రవీణ్ , మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ , యరగాని బిక్షం , గడ్డం నాగయ్య , దేవాలయ చైర్మన్ యరగాని గురవయ్య , యరగాని సైదులు , బత్తిని వీరబాబు , యరగాని గోపి, యరగాని వెంకన్న, సోమగాని నాగరాజు, సోమగాని మట్ట పల్లి, యరగాని నాగరాజు, వేముల నాగరాజు, యరగాని సతీష్, రైతులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

*హుజూర్ నగర్ రూరల్, జూలై 03, ప్రభాత వార్త :*



మండలంలోని గ్రామాల్లో గృహ , వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా సరఫరా చేయాలని డి ఈ వెంకట కిష్టయ్య అదికారులను ఆదేశించారు . మండలంలోని బూరుగడ్డ సబ్ స్టేషన్ పరిధిలోని కరక్కాయల గూడెం ఫీడర్ లో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంటంతో రైతులు డి ఈ వెంకట కిష్టయ్య కి ఫిర్యాదు చేసారు . దీంతో గురువారం సబ్ స్టేషన్ ను ఆయన పరిశీలించారు . సాంకేతిక సమస్య పై సిబ్బంది తో మాట్లాడి రెండు ఫీడర్ల పై సమానంగా లోడ్ ఉండేలాగా చేసి నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని సూచించారు .అనంతరం కరక్కాయల గూడెం గ్రామ రైతులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏడిఈ నాగిరెడ్డి, ఏఈ రాంప్రసాద్ ,రైతులు , సిబ్బంది పాల్గొన్నారు .